7th ANNIVERSARY CELEBRATIONS
7th ANNIVERSARY

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 338 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ శనివారం 10 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-





## మనసున్న మా 'రాజు'కు

# కన్నీటితో ఘననివాళి

### విశ్వంవాయిస్ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్, బ్యూరో చీఫ్ కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజు పై ప్రత్యేక కథనం..!

### 'రాజు ఇక లేరు' అనే షాక్ నుండి కోలుకోలేకపోతున్న బంధు మిత్రులు, అభిమానులు..!

**అమలాపురం, 9 ఆగస్టు 2024, విశ్వం వాయిస్ న్యూస్**

విశ్వంవాయిస్ రాజు అలియాస్ ఖండవెల్లి డేవిడ్ రాజు అంటే కోనసీమలో పాత్రికేయులకే కాదు అధికారులకు, రాజకీయ నాయకులకు కూడా బాగా సుపరిచితమైన వ్యక్తి. సమస్యలతో బాధపడుతున్న వారెవరైనా తన సహాయం కోరి వస్తే వారికి న్యాయం జరిగే వరకు, వారి వెంట ఒక బలమైన శక్తిగా ఖండవెల్లి రాజు నిలిచేవారు. అలాంటి వ్యక్తి అకస్మాత్తుగా హఠాన్మరణం చెందారనే విషయం, ఆయనను అభిమానించే ప్రతి గుండెను తీవ్రంగా కలిచివేసింది. చాలా మంది ఇంకా ఆ షాక్ నుండి బయటపడ లేకపోతున్నారు.

కీ॥శే॥ ఖండవెల్లి మేషక్ కుమార్ & శ్రీమతి దైవకటాక్షం దంపతులకు ప్రధమ సంతానం విశ్వంవాయిస్ దినపత్రిక చైర్మన్ & సంపాదకులు సునీల్ జాన్ కుమార్ కాగా, ఆ దంపతులకు కనిష్ట సంతానం ఖండవెల్లి డేవిడ్ రాజు. చిన్నప్పటి నుండి రాజు చదువు, ఆటపాటలతో పాటు ప్రతీ పనిలోనూ చాలా చురుకుగా ఉండేవారు. ఇంటి పనుల్లో కూడా రాజు తన తల్లిదండ్రులకు సహాయకరంగా ఉండేవారు. అంతే కాకుండా ఇతరులకు సహాయపడ టంలోనూ రాజు ముందుండేవారు. ఇతరుల కష్టాన్ని తన కష్టంగా భావించి వారికి అండగా నిలిచే గుణం రాజుకు చిన్న నాటనుండి అలవడింది. తన కళాశాల చదువు ముగియగానే రాజు ప్రజలకు తన వంతు సేవలందించాలనే ఉద్దేశ్యంతో పాత్రికేయ రంగాన్ని ఎంచుకున్నారు. జర్నలిజంలో అడుగుపెట్టిన కొద్ది రోజుల్లోనే తన అక్షరగళంతో ఎందరికో మరువలేని తన సేవలు అందించి, పాత్రికేయునిగా ప్రజామన్ననలతో పాటు అధికారులు, రాజకీయ నాయకుల మన్ననలు కూడా పొందారు రాజు. తన సోదరుడు ఖండవెల్లి సునీల్ జాన్ కుమార్ చెర్మన్, సంపాదకునిగా విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక స్థాపించడంతో విశ్వంవాయిస్ దినపత్రిక మేనేజింగ్ డైరెక్టర్, బ్యూరో చీఫ్‌గా రాజు బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుండి విశ్వంవాయిస్ దినపత్రిక ద్వారా తన అక్షరగళాన్ని విశ్వమంతా వినిపిస్తూ, ప్రజలను చైతన్యపరచడమే కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తూ వచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో బిజీ బిజీగా ఉన్న రాజు గత 30 రోజుల క్రితం కామెర్ల వ్యాధి బారిన పడినారు. వైద్యం నిమిత్తం గత కొన్ని రోజులుగా అమలాపురం లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో కాలేయ చికిత్స పొందుతూ ఉన్న క్రమంలో, ఈ నెల 3వ తేదీన మెరుగైన చికిత్స కోసం తమిళనాడు లోని రాయవెళ్లూరు సియంసి ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరళిస్తున్న సమయంలో మార్గమధ్యంలో తుదిశ్వాస విడిచారు. ఇప్పటి వరకు మా పక్షాన నిలబడి, అనేక సేవలందించిన మనసున్న మా 'రాజు' ఇకలేడనే విషయాన్ని తట్టుకోలేక అనేక గుండెలు తల్లడిల్లిపోతూ కన్నీటి పర్యంతమవుతున్నాయి. మా మంచి స్నేహితున్ని విధి ఇలా తీసుకు పోవడాన్ని కోనసీమ పాత్రికేయులు సైతం జీర్ణించు కోలేకపోతున్నారు. హాస్పిటల్ నుండి ఆరోగ్యంగా తిరిగొస్తాడనే ఆశతో, ఎంతగానో ఎదురు చూస్తున్న కుటుంభ సభ్యులు గుండెలు పగిలేలా ఏడుస్తున్న తీరు వర్ణనాతీతం. ఏది ఏమైనా 'రాజు ఇక లేరు' అనేది ఆయనను ఎరిగిన వారెవ్వరూ భరించలేని నిజం. అందుకే ప్రతి ఒక్కరూ ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ, ఆయనకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నారు.

















## అందరికీ అభిమానుడు

విశ్వంవాయిస్ ఎండి ఖండవెల్లి డేవిడ్ రాజు అందరినీ ఎంతో ఆప్యాయంగా పలుకరించడమే కాకుండా, తన అభిమానంతో ఎందరికో అభిమాన ప్రాతుడుగా మారారు. మిత్రులను, శ్రేయోభిలాషులనే కాకుండా పరిచయమయిన ప్రతి ఒక్కరిపై కూడా ఒకే విధమైన అభిమానాన్ని, ప్రేమను చాటేవారు. ఇదే రాజును అందరికీ అభిమానపాత్రుడిని చేసింది. ఎంతోమంది అన్నార్తులకు తన ఆపన్న హస్తాన్నందించి వారికి చేయగలిగినంత మేలు చేసే మహోన్నత వ్యక్తిత్వం గల మంచిమనసున్న మా రాజు మా డేవిడ్ రాజు అని అందరూ అనుకునేవిధంగా ఎదిగిన వారు డేవిడ్ రాజు



## అనితరసాధ్యుడు ఖండవెల్లి రాజు

ఏ పని చేసినా నలిగిన దారిలో కాకుండా కొత్త బాటలో సాగడం, 'విజన్'తో భవిష్యత్తు అవసరాలను ముందుగానే గుర్తించి అందుకు సమాయత్తమవడం, సిబ్బందిలో నిబిడీకృతమైన శక్తిసామర్థ్యాలను గుర్తించి వాటికి సానబెట్టి వారితోనే అద్భుతాలను సృజింపజేయడం అందరి శ్రేయస్సే ధ్యేయంగా, విలువలకు కట్టుబడి సాగిన మనందరి మార్గదర్శకుడు అందర్నీ శోకంలో ముంచి అనంతలోకాలకు చేరిన మన రాజు గారి పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించాలని కోరుకుంటున్నాము.

# మహేష్ బాబు జన్మదినంలో గర్భిణీలకు అన్నదానం

## ప్రతీ నెలా గర్భిణీలకు అన్నదానం నిర్ణయం -దాతలు ఆర్థికంగా సహకరించాలి





శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ తెలుగు చలనచిత్ర రంగ వెండి తెర ప్రఖ్యాత కథానాయక నటుడు ఘట్టమనేని కృష్ణ ద్వితీయ కుమారుడు, మరో విఖ్యాత కథానాయక నటుడు ఘట్టమనేని మహేశ్ బాబు జన్మ దినాన్ని (9 ఆగష్టు1975) పురస్కరించుకుని ఆయన పుట్టిన రోజు వేడుకను శుక్రవారం నిర్వహించారు. కేవలం జన్మదిన వేడుకలకే పరిమితం కాకుండా దీనికి ఓ అర్థం పరమార్థం చేకూరేలా సామాజిక ప్రయోజనం కలిగేలా కొంత మంది గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేసి మిగతా వారికి ఆదర్శంగా నిలిచారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక అంబేద్కర్ నగర్ మహేష్ బాబు అభిమాన యువజన సంఘం ఆధ్వర్యంలో ఆస్పత్రి ప్రధాన వైద్యులు ఆర్.వి.వి.సత్యనారాయణ, ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్, ఆస్పత్రి, క్షేత్ర స్థాయి సిబ్బంది, స్థానిక అంగన్వాడీ సిబ్బంది సమక్షంలో మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలో తొలుత కేకును కోసి సంబరం జరిపారు. అందరికీ కేకు, మిఠాయిలను పంచారు. ప్రతీ నెలా 9 తేదీన ఈ ఆస్పత్రిలో చేపట్టే ప్రధాన్ మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పధకంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక వెద్య పరీక్షల నిర్వహణ, అలాగే మహేష్ బాబు జన్మదినం రెండూ ఈ రోజే కావడంతో జన్మదిన వేడుకలను నిర్వహించడంతో బాటు పరీక్షలను చేయించుకున్న గర్భిణీ స్త్రీలు అందరికీ మధ్యాహ్నం పూట విందును ఏర్పాటు చేశారు. ప్రతీ 9 తేదీన నిర్వహించే ఈ గర్భిణీ స్త్రీల ప్రత్యేక వైద్య శిబిరాల్లో దాతల సహాయంతో మధ్యాహ్నం గర్భిణీలకు భోజనం సదుపాయం గానీ, అల్పాహారాన్ని అందించడం ఓ నైతిక సంప్రదాయంగా వస్తోన్న నేపథ్యంలో ఈ భోజనం ఏర్పాటు ధార్మిక సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ యువజన సంఘం సంకల్పించింది. దీంతో ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్న 18 గర్భిణీ స్త్రీలు, ఆస్పత్రి సిబ్బంది, ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చిన రోగులకూ కలిపి రమారమి 60 మంది ప్రజానీకం వరకూ అన్నదానం చేశారు. మునుపటి వరకూ మహేష్ బాబు జన్మదినం రోజున సందర్భంగా భారీ తెర చిత్రాల ఏర్పాటు, బాణా సంచా కాల్పులు ఇతరత్రా సంతోష కార్యక్రమాలు చేపట్టి డబ్బును వ్యయం చేసేవారు. అయితే ఇదంతా వృధా ఖర్చు, ప్రయాస అని భావించి పరివర్తన పొంది తాము జరిపే ఈ వేడుకలకు సామాజిక ప్రయోజనం చేకూర్చాలని యువజన సంఘం తీర్మానించుకుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 9 వ తేదీన గర్భిణీ స్త్రీల పరీక్షల సందర్భంగా ఇకపై దాతల ఆర్థిక సహకారంతో ఇదే మాదిరిగా అన్న సదుపాయం కల్పించాలని సంకల్పించు కున్నట్టు కూడా యువజన సంఘం వెల్లడించింది. నేటి యువత ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఆడంబరంగా పుట్టిన రోజులు చేస్తున్న విషయం తెలిసిందే... అభిమాన కథానాయకుడు మహేష్ బాబు చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం ఆనందదాయకమని వైద్యులు ఆర్.వివి. పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ప్రతి నెలా గర్భిణీ స్త్రీలకు భోజన ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అభిమాన కథానాయకుడి పుట్టిన రోజు సందర్భంగా గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్నం పూట భోజనాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని గుణపర్తి అపురూప్ పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు అన్న సదుపాయం ఏర్పాటు చేయడం అంటే తల్లి గర్భస్థ శిశువులకు కూడా ఆహారం అందించడమే అన్నారు. రానున్న రోజుల్లో మహేష్ బాబు అభిమానులు, ఇతర దాతల సహకారంతో ప్రతీ నెలా 9 వ తేదీన గర్భిణీ స్త్రీలకు స్వచ్ఛందంగా భోజనాల ఏర్పాటును బాధ్యతగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు అభిమానులు భూర్తి దుర్గాప్రసాద్, పి.నానాజీ, బి.విజయ్, బోట్ల లోవరాజు, బత్తిన తాతాజీ, చెవల కిట్టు, గొల్తి జాన్, కర్కాటి నాగేశ్వరరావు, గుద్దటి నాగన్న పాల్గొన్నారు.

# శంఖవరంలో 48 బడి సంఘాలూ ఏకగ్రీవం

**39 బడి సంఘాలు తెలుగు దేశంకి కైవసం**

**9 బడి సంఘాల్లో**

**తెలుగుదేశం, జనసేన పొత్తు**

**ఎన్నికలు ప్రశాంతం**

**- కలెక్టర్ ఆమోదమే తరువాయి**



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని 11 జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, 35 మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలలకు మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలు గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మండల విద్యాశాఖ అధికారులు సూరిశెట్టి వెంకటరమణ, పి.గోవిందు సంయుక్త ఆధ్వర్యంలో సజావుగా సాగాయి. మండలం మొత్తం మీద 48 ప్రభుత్వ విద్యా సంస్థలు ఉండగా వీటి అన్నింటికీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఓటర్లు అయిన విద్యార్థుల తల్లి, దండ్రులు చేతులెత్తే పద్దతిలో రాజకీయాలకు అతీతంగా ఈ ఎన్నికలు జరిగినట్టు పైకి కనిపిస్తూ ఉన్నప్పటికీ కూడా అంతర్గతంగా మాత్రం ఎన్.డి.ఎ. భాగస్వామ్య పార్టీలైన తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య ఒక సదవగాహనతో ఈ ఎన్నికల పోకడ ఆద్యంతం కొనసాగడం ఓ విశేషం. తెలుగు దేశం పార్టీ తరఫున పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్, అలాగే జనసేన పార్టీ తరఫున ప్రత్తిపాడు నియోజకవర్గం క్రియాశీలక కార్యకర్త మేకల కృష్ణ ఎన్నికల వ్యూహానికి సారథ్యం వహించారు. రాష్ట్ర శాసనసభకు ఎలా అయితే తెలుగు దేశం, జనపార్టీలు ఉమ్మడిగా ప్రజా ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్ర అధికార పాలన బాధ్యతలను సంయుక్తంగా స్వీకరించాయో, అచ్చం అలాగే ఈ పాఠశాలల నిర్వహణా సంఘాల కూర్పులో కూడా ఈ రెండు పార్టీల తరఫున అభ్యర్థులను సమన్వయం చేసుకుంటూ ఏకగ్రీవం చేసుకున్నారు. మండలం మొత్తం మీద ఉన్న 48 విద్యా సంస్థల్లోని 39 విద్యా సంస్థల కమీటీలు ప్రత్యేకంగా ఒక్క తెలుగు దేశం పార్టీకే కండగుత్తగా ఏకగ్రీవం అయ్యాయి. ఇక మిగిలిన 9 విద్యా సంస్థలకూ మాత్రం ఇటు తెలుగుదేశం, అటు జనసేన పార్టీల మధ్య ఒక సదవగాహనతో ఆ నేతల పరస్పర అంగీకార శాతం మేరకు అభ్యర్థులను బరిలో నిలుపుకుని ఉమ్మడి భాగస్వామ్యంతో కమీటీల ఎన్నికలను ఏకగ్రీవం చేసుకున్నారు. దీంతో రెండు పార్టీలు, నేతల మధ్య భావి రాజకీయ ప్రాధాన్యతల మేరకు ఒక పోటీ తత్వం, అలాగే సర్దుకుపోయే తత్వం అర్ధాయా స్పర్థతే విద్య అన్న సామెత మాదిరిగా కొనసాగింది. ఏతా వాతా ఈ ఎన్నికలు సుహృద్భావ పూర్వక వాతావరణంలో ప్రశాంతంగా జరిగి, విజయవంతమై ఆయా పాఠశాలల్లో బందోబస్తుగా ఉన్న రక్షక భటులకు శ్రమాధిక్యత లేకుండా పోయింది. ఆయా పాఠశాలల నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వివరాలను తెలుసు కునేందుకు ఈ రెండు పార్టీల నుంచి కొందరు వ్యక్తుల ద్వారా ఆయా పాఠశాలలపై ఒకింత వత్తిడి ఎదురు కావడంతో ఎన్నికలు ఎంత పోటా పోటీగా, హెూరా హెూరీగా జరుగుతాయోననే వాతావారణం కాసింత మండలంలో కనిపించి నప్పటికీ తెలుగు దేశం, జనసేన పార్టీలు ముందు చూపుతో పాటించిన స్వీయసంయనం కాస్తా శాంతియుతంగా ఎన్నికలు విజయవంతం కావడంలో ప్రధాన భూమిక పోషించింది. దీంతో ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు ఊపిరి పీల్చుకున్నాయి. ఈ మెత్తం ఎన్నికల ప్రక్రియలో బండి చక్రంలోని ఇరుసులా మండల విద్యాశాఖ చేసిన కృషి శ్లాఘనీయమైనది. ఈ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసిన కమిటీల చైర్మెన్లు, వైఎస్ ఛైర్మన్లు, కోఆప్షన్ సభ్యులు, సాధారణ సభ్యులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అభినందించినట్లు నియోజకవర్గ పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. ఐతే ఈ బడి సంఘాల ఎన్నికల ఫలితాలను జిల్లా కలెక్టర్ ఇంకా అధికారికంగా ధృవీకరించ వలసి ఉంది

## పి ఎంపి ఆధ్వర్యంలో... యల్లాప్రగడ సుబ్బారావు వర్ధంతి



మండపేట టౌన్ న్యూస్:- పియంపి అసోసియేషన్ ఆద్వర్యంలో జిల్లా పి ఎంపి అద్యక్షులు కోన సత్యనారాయణ ఆద్వర్యంలో . యల్లాప్రగడ సుబ్బారావు వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొన మాట్లాడుతూ భారతదేశానికి చెందిన వైద్య శాస్త్రజ్ఞులలో చాలా ప్రసిద్ధి చెందిన వ్యక్తి అని కొనియాడారు. రక్తహీనత వల్ల కలిగే వ్యాధి నిర్మూలనకు అసమానమైన, అద్భుతమైన మందు ను ఆయన కనుగోన్నారని పేర్కొన్నారు. క్షయరోగ నివారణియగు బసోనికోటి నికాసిడ్, హైడ్రాక్సైడ్ మందులను కనుగొన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంపర రాఘవేంద్ర, వానపల్లి వంశీ,గాలింకి నాగేశ్వరరావు,పి చిన్నారావు,గంటి వీరచినబాబు,వి నరేష్ కుమార్,ఎస్ కె బాజి,మండిపూడి చంద్రశేఖర్ పియంపి లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత పై రాజ్యోన్మాదం తగదు....

**విగ్రహంపై దాష్టికానికి మూల్యం చెల్లించాలి....**



మండపేట టౌన్ న్యూస్ :- విజయవాడ నడిబొడ్డులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై టిడిపి మూకల దాడులు రాజ్యాంగ నిర్మాతపై రాజ్యోన్మాదం చేయడమేనని వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రు 430 కోట్లతో అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. సీఎం చంద్రబాబు లోకేష్ ల ప్రోద్బలంతో పసుపు మూకలు విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి తరలి వచ్చారని ఆరోపించారు. విగ్రహం శిలాఫలకంపై ఉన్న వైయస్ జగన్ పేరును తొలగించడాన్ని ఆయన తప్పుపట్టారు. దీనికి బాధ్యులేని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వంలో మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మైనార్టీలపై జరుగుతున్న దాడులే దీనికి నిదర్శనమని దుయ్యబట్టారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు కృషి చేయాల్సింది పోయి కేంద్రం వక్ఫ్ బోర్డు కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టానికి టిడిపి అనుకూలంగా ఉండడం వారికి మైనార్టీలపై ఉన్న ప్రేమ అవగతం అవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు గవర్నర్ కలగజేసుకుని సంబంధిత ఘటనలపై విచారణ చేపట్టాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.

## పురుషోత్తపట్నంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో మండల వైద్యాధికారి ఎన్. రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం ద్వారా మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి వైద్యుల సలహా మేరకు నడుచుకోవాలని తెలియజేశారు . వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎన్ రాజు, ఎం ఎల్ హెచ్ పి రత్నకుమారి, ఏఎన్ఎం పద్మజ్యోతి, ఆశాలు పి.లక్ష్మి, వెంకటలక్ష్మి,తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం పి పి స్కూల్ లోవిద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్త పట్నం ఎం.పి.పి పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది. పాఠశాల చైర్మన్ గా కొయ్య శ్రీను,వైస్ చైర్మన్ గా కండెల్లి గౌతమి ఎన్నికయ్యారు.పాటశాల ఉపాద్యాయుడు మోసా తగిన సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మోసా,పిల్లల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీయుపీ స్కూల్ యాజమాన్య కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం కల్లూరి మాణిక్యాంబ ఎంపీ యు పి పాఠశాల నందు పాఠశాల యాజమాన్య విద్యాశాఖ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి , మరియు అధ్యాపకుల ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకుల సమక్షంలో చైర్మన్ గా ఉందుర్తి పొట్టియ్య(ఇస్సాకు), వైస్ చైర్మన్ గా వద్దిపర్తి సూర్య కుమారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. తెలుగుదేశం నాయకులు మండ రాంబాబు మాట్లాడుతూ పాఠశాలలో అధ్యాపకులు మంచి బోధన చేస్తున్నారని ఇలాంటి అధ్యాపకులు దొరకడం మన అదృష్టమని ఇంటికి వచ్చిన తరువాత పిల్లలకు మన బాధ్యతగా ఇంటిదగ్గర వారిని చదివించాలని, సెల్ ఫోన్లు ఇచ్చి పిల్లలు పాడు చేయొద్దని ఒక క్రమాన్ని వారికి నేర్పాలని తెలియజేశారు. అనంతరం చైర్మన్ ,వైస్ చైర్మన్ లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, జనసేన మండల కన్వీనర్ విజయశంకర్, మండ రాంబాబు, మీరాషరీఫ్ (రాజు), వేములపల్లి గంగరాజు, గారపాటి వెంకట్రావు, ఉందుర్తి పొట్టియ్య , కందికట్ల అరుణ తదితర నాయకులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సీతానగరం ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం శ్రీమతి పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది. పాఠశాల చైర్మన్ గా పొట్నూరి భువనేశ్వరి, వైస్ చైర్మన్ గా పీరిగాని పద్మ ఎన్నికయ్యారు. ఎంఈఓ స్వామి నాయక్ తగిన సూచనలు సలహాలు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సతీష్ బాబు ఎన్నిక విధి విధానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సింహాద్రి, శంకర్రావు, విశాలాక్షి, ఉమాదేవి, శ్రీనివాస్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.







# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 338 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ శనివారం 10 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-


## క్యాంపస్‌లో హిజాబ్ !

### సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాలేజీ క్యాంపస్‌లో హిజాబ్ ధరించ డాన్ని నిషేధిస్తూ ముంబైలోని ఎన్.జీ. ఆచార్య అండ్ డీకే మరాఠీ కాలేజీ సర్క్యులర్ జారీ చేసిన సంగతి

**మిగతా 7లో..**

## మళ్లీ బంగ్లాకు హసీనా ?

### వెళ్లేందుకు ముహూర్తం ఖరారు?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** సహజంగా తిరుగుబాటు కారణంగా పదవులు కోల్పోయి.. దేశం విడిచి వెళ్లి పోయి ప్రవాసంలో ఉండే నాయకులు తిరిగి స్వదేశం చేరుకోవడం

**మిగతా 7లో..**

## బాబును ఇబ్బంది పెట్టనున్న

# పీ-4 ఫార్ములా!



పీ4 అంటే అదే బాబు విజన్ అని చెప్పాలి. పీపీపీ అంటే తెలుసు. పీ3లో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ ఉన్నాయి. మరి పీ4 ఫుల్ ఫాం ఏమిటి అంటే పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టిసిపేషన్. ఇది చంద్రబాబు కనిపెట్టిన వినూత్నమైన ఆలోచన. ఇది ఇపుడు ఒక శ్రీరామ రక్షగా తారక మంత్రంగా చంద్రబాబు భావిస్తున్నారు. ఎందుకంటే ఖజానా ఖాళీగా ఉన్న వేళ చంద్రబాబు ఈ కాన్సెప్ట్ ని ముందు పెడుతున్నారు

వార్త 7లో

## నారా లోకేష్ మారెను చూడు..!

# నాడు-నేడు..

### రాజకీయంగా పార్టీలోనూ పెరుగుతోన్నగ్రాఫ్



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** మార్పు మంచిదే. ఇది ఇప్పుడు టీడీపీ యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్‌ను గమనిస్తే స్పష్టంగా కనిపిస్తుంది. గతానికి భిన్నంగా ఆయన వ్యవహరిస్తున్న తీరు రాజకీయంగా చర్చకు వస్తోంది. ఇదే సమయంలో పార్టీలోనూ ఆయన గ్రాఫ్ పెరుగుతోంది. ఒకప్పుడు ఆయనను విమర్శించిన, దూరంగా ఉంచిన పార్టీ సీనియర్లు కూడా.. ఇప్పుడు నారా లోకేష్‌లో వచ్చిన మార్పును చూసి అచ్చరువొందుతున్నారు. అంతేకాదు.. ఇంతలోనే ఎంత మార్పు! అని కామెంట్లు కూడా చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో నారా లోకేష్ గతానికి.. ఇప్పటికి తేడా ఏంటనేది ఆసక్తిగా మారింది. **నాడు:** 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు చేసిన వస్తున్న మామీకోసం యాత్రతో రాజకీయాల్లోకి ప్రవేశించారు నారా లోకేష్. అప్పట్లో ఐటీ విభాగాన్ని, సీబీఎన్ ఆర్మీని ఆయనే ముందుండి నడిపించారు. అయితే.. ఇవన్నీ తెరవెనుకే జరిగాయి. ఆ తర్వాత.. 2017 నాటికిఆయనను మంత్రివర్గంలోకి తీసుకున్నారు చంద్ర బాబు. అప్పట్లో తెలంగాణ సీఎం కేసీఆర్‌కు పోటీగా ఇక్కడ బాబు నారా లోకేష్‌ను తీసుకువచ్చారనే ప్రచారం జరిగింది. వచ్చీరావడంతోనే ఆయనకు ఐటీ శాఖను అప్పగించారు. అయితే.. అప్పట్లో

**మిగతా 7లో..**

## వినేశ్ సిల్వర్ మెడల్ అభ్యర్థనపై

# 'కాస్' అధికారిక ప్రకటన!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఒలింపిక్స్ రెజ్లింగ్ లో తనపై అనర్హతను సవాల్ చేస్తూ, తనకూ సంయుక్తంగా రజత పతకం ఇవ్వాలంటూ వినేశ్ ఫోగాట్ చేసిన అభ్యర్థనపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (కాస్) స్పందించింది. ఈ సందర్భంగా అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఒలింపిక్స్ క్రీడలు ముగిసే లోగా ఆర్బిట్రేషన్ దీనిపై తుది నిర్ణయం వెలువరించే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది. అవును... ఒలింపిక్స్ రెజ్లింగ్ లో తనపై అనర్హతను సవాల్ చేస్తూ వినేశ్ ఫోగాట్ చేసిన అభ్యర్థనపై 'కాస్' అధికారిక ప్రకటన విడుదల చేసింది. అనర్హతపై వినేశ్ ఆగస్టు 7న 'కాస్' అడహాక్ డివిజన్ లో దరఖాస్తు చేసుకుందని.. ఫైనల్ మ్యాచ్ కు ముందే దీనిపై ఆదేశాలివ్వాలని కోరిందని.. ఫైనల్ లో పోటీ చేసేందుకు తనను అర్హురాలిగా ప్రకటించాలని అభ్యర్థించిందని తెలిపింది. అయితే... దీనిపై ఆమె ఎలాంటి అత్యవసర మధ్యంతర ఉపశమనాలు కోరలేదని వెల్లడించింది. ఏది ఏమైనా.. ఆమె అనర్హత, సిల్వర్ మెడల్ పై ఆమె చేసిన అభ్యర్థను సోలో ఆర్బిట్రేటర్ కు బదిలీ చేసినట్లు తెలిపింది. దీనిపై శుక్రవారం వాదనలు జరగనున్నాయని.. ఒలింపిక్స్ క్రీడలు ముగిసే లోగా నిర్ణయం వెలువరించే అవకాశం ఉందని 'కాస్' తన ప్రకటనలో వెల్లడించింది. అయితే

**మిగతా 7లో..**

## చీరాల నుంచి టీడీపీలోకి

# ముగ్గురు నేతలు

### సైంగారెడ్డిలో సంచలన సైబర్ నేరం!




**చీరాల, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో టీడీపీ, జనసేన పార్టీల్లో చేరికలకు వైసీపీ నేతలు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల్లో చేరికలకు తమకు తెలిసినవారి ద్వారా ప్రయత్నాలు చేసుకుంటున్నారని టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ప్రకాశం జిల్లా చీరాల నుంచి ముగ్గురు నేతలు టీడీపీలోకి రావడానికి గట్టి ప్రయత్నాల్లో ఉన్నారని సమాచారం. వీరు ముగ్గురూ గతంలో టీడీపీలో ఉండి వైసీపీలోకి జంప్ అయినవారే. ఇప్పుడు టీడీపీ అధికారంలో ఉండటంతో మళ్లీ ఆ పార్టీలోకి రావాలని చూస్తున్నారని తెలుస్తోంది. చీరాల నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు ఆమంచి

**మిగతా 7లో..**

## జగన్‌కి రాహుల్ ఫోన్..!

### రేపు బెంగళూరులో చర్చలు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జాతీయ స్థాయిలో ఏపీలో రాజకీయ పరిణామాలు మారు తున్నాయా అంటే జవాబు అవును అనే వస్తోంది. ఏపీలో వైసీపీ రాజకీయ అడుగులు మారుతున్నాయని సంకేతాలు వస్తున్నాయి. దానిని బట్టి ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. వైసీపీ ఇండియా కూటమి వైపు టర్న్ అవుతోంది అని అంటున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత లోక్ సభలో

**మిగతా 7లో..**

## రాంగ్ టైమ్‌లో రేవంత్ ?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణా సీఎం గా గురుతర బాధ్యతలు స్వీకరించిన తరువాత రేవంత్ రెడ్డి తొలిసారి అమెరికా పర్యటనకు వెళ్లారు. ఆయన అక్కడ గత కొద్ది రోజులుగా పర్యటిస్తున్నారు. పెట్టుబడులను తెలంగాణాకు తీసుకుని రావాలని ఆయన పర్యటన చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అంటోంది. భవిష్యత్తు తెలంగాణా అంటూ ఒక స్లోగన్ తో రేవంత్ రెడ్డి ఈ టూర్ చేస్తున్నారు. అక్కడ పెట్టుబడిదారులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే రేవంత్ రెడ్డి టూర్ మీద విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. పెట్టుబడులు ఏవీ రావడం లేదని కూడా కామెంట్స్ చేస్తున్నాయి. ఇవన్నీ ఇలా ఉంటే అసలు రేవంత్ రెడ్డి ఈ తాజా అమెరికా టూర్ కరెక్టేనా అన్న చర్చ మొదలైంది. ఆయన సరైన టైమ్ లోనే ఈ టూర్ కి వెళ్లారా అన్న సందేహాలు కూడా వస్తున్నాయి. ఎందుకంటే ప్రపంచం

**మిగతా 7లో..**


## చింతూరు ఐటీడీఏలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ

# దినోత్సవ వేడుకలు

### ఆదివాసీలు అన్నీ రంగాల్లో ముందు ఉండాలి పీఓ కావూరి చైతన్య

### ఆదివాసీలంతా ఐక్యంగా ఉండాలని ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపు

### చింతూరు ఐటీడీఏ ఆద్వర్యంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవ వేడుకలు





**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మొదట ఈ కార్యక్రమంలో ఆదివాసి కొమ్ముకోయ నృత్యాలు చేసుకుంటూ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య కి చింతూరు ఏ ఎస్ పి రాహుల్ మీనా కి కార్యక్రమం వేదిక వద్దకు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఐటీడీఏ కార్యాలయంలో ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. అలాగే చింతూరు ఐటిడిఏ కార్యాలయం నుండి చింతూరు ప్రధాన కూడలి వరకు అందరు అధికారులు,గిరిజన నాయుకులు బైక్ ర్యాలీగా వెళుతూ ప్రధాన కూడలి వద్ద ఉన్న గిరిజన సమరయోధుల విగ్రహాలకు నివాళులు అర్పించారు. ప్రధాన కూడలి వద్ద

**మిగతా 7లో..**





# వైసీపీకి ఆళ్ల నాని రాజీనామా



**ఏలూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలు కావడంతో ఆ పార్టీకి రాజీనామా చేస్తున్న నేతల సంఖ్య పెరుగుతోంది. కొద్ది రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, మద్దాలి గిరి, రావెల కిశోర్ బాబు, అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడు పైలా నర్సింహయ్య రాజీనామాలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కోవలో వైసీపీకి మరో బిగ్ షాక్ తగిలింది. పశ్చిమ గోదావరి జిల్లాలో కీలక నేత, మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఆళ్ల నాని పార్టీకి రాజీనామా ప్రకటించారు. ఈ మేరకు తన రాజీనామాను వైసీపీ అధ్యక్షుడు జగన్ కు పంపారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి పదవితోపాటు, ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్టు ఆళ్ల నాని తెలిపారు. ఇటీవల ఎన్నికల్లో ఆయన ఏలూరు నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థి బడేటి రాధాకృష్ణ చేతిలో ఓడిపోయారు. వైఎస్ జగన్ మొదటి విడత మంత్రివర్గ విస్తరణలో ఆళ్ల నాని డిప్యూటీ సీఎంగా పదవి దక్కించుకున్నారు. డిప్యూటీ సీఎం హోదాతో ఆయనకు కీలకమైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా

**మిగతా 7లో..**

### ఆనంకళాకేంద్రం యాక్సెంచర్

# ఇంటరేక్షన్‌లో ఆదిత్య హవా




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆనం కళాకేంద్రంలో 800 మంది ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులతో యాక్సెంచర్ కంట్రీ హెడ్ మంజుల మాధవిలతో ఇంటరాక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, అకడమిక్ కోఆర్డినేటర్, బి.ఇ.వి.ఎల్. నాయుడు, రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పి గంగిరెడ్డి, మేనేజ్మెంట్ లెక్చరర్స్ పాల్గొన్నారు. డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు నవకల్పనలు ప్రవేశపెట్టడంలో ,ఆదిత్య ముందు ఉంటుందని, ఎన్నో అవకాశాలను తెచ్చి వారి ముందు పెడుతుందని, అవి అన్నిపుచ్చుకునే ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని, తల్లిదండ్రుల కలలు సాకారం చేయటం, విద్యార్థులను వ్యక్తిత్వ వికాసం నైపుణ్యాలలో ముందుంచి, ఎల్.ఎస్.ఆర్. డబ్ల్యు స్కిల్స్ ను నేర్పించి, అన్నింటా అనితర సాధ్య అవకాశాలు కల్పించడం ఆదిత్య లక్ష్యమని తెలిపారు. అకడమిక్ కో-ఆర్డినేటర్ బి.ఇ.వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ,విద్యార్థులు 90 రోజులు కష్టపడితే 30 సంవత్సరాలు చాలా సుఖంగా ఉండవచ్చునని, ఈ మూడు నెలలు చదువుపై అత్యంత శ్రద్ధ కనబరచాలని,వారి శ్రేయస్సే తమకు ముఖ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడుతూ, ఆదిత్య విద్యార్థులకు ఉద్యోగం ఛాన్స్ కాదని ఛాయిస్ అని, తల్లిదండ్రులకు మేము ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కరికి బహుళ జాతి సంస్థలలో 10,12 ఉద్యోగాలు కూడా వచ్చే విధంగా సి.ఆర్.టి. టీమ్ తీర్చిదిద్దుతుందనీ. జోహో వంటి కంపెనీలలో 8.5 లక్షలు తమ విద్యార్థులు జీతం సంపాదిస్తున్నారని ఎక్కడ బ్యాంకుల్లో చూచినా, తమ విద్యార్థులు అత్యున్నత స్థాయిలో పనిచేస్తున్నారని వారు తమను పలకరిస్తుంటే ఆనందకరంగా ఉంటుందని తెలియజేశారు. అంతేకాకుండా బిజినెస్ టూర్లు ఇవన్నీ నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం కలిగిస్తున్నామని, దేశ విదేశాలలోని కంపెనీలను ముందుకు తెచ్చి, ఉపాధి సౌకర్యాలు కల్పిన్నప్పుడు విద్యార్థులు ఆయా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. యాక్సెంచర్ కంపెనీ గురించి మాధవి మాట్లాడుతూ తాను ఈ యాక్సెంచర్ లో 19 సంవత్సరాల నుండి పని చేస్తున్నానని చెబుతూ, అందులో అవకాశాల్ని వాటి



విలువను గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవి, మంజులలు విద్యార్థినీ విద్యార్థులతో ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని జరిపారు. ఇంత ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎందరో విలేఖరులు పలు వురు పెద్దలు విచ్చేశారు. డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వం´రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇంత విజయం కావడానికి కారణం తమ ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్, ఎస్.కె. వి.ఎన్ రెహమాన్ , చంద్రశేఖర్, రామకృష్ణలు కారణమని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఇంటరాక్షన్‌లో విద్యార్థుల యొక్క సందేహాలను మంజుల మాధవిలు నివృత్తి చేశారు. వివేకవంతమైన స్పందనలతో కార్యక్రమం ఆద్యంతం అత్యద్భుతంగా సాగింది. ఎన్నో తెలియని విషయాలు తెలుసుకున్నామనీ కళాశాల విద్యార్థులంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

### కామన ఆధ్వర్యంలో

# క్విట్ ఇండియా దినోత్సవం



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో క్విట్ ఇండియా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. బండారు లంక వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అధ్యక్షతన క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీ చిత్ర పటానికి కామన పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగా గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధానంతరం 1941లో జనవరి నాటికి ఈ దేశంలో 2250 మంది స్వాతంత్ర్యం కోసం వ్యక్తి గత సత్యాగ్రహులు అరెస్ట్ అయ్యారన్నారు. ఏప్రియల్ నాటికి సత్యాగ్రహుల సంఖ్య 14 వేలకు పెరిగిందన్నారు. మొట్టమొదటి వ్యక్తి సత్యాగ్రహి ఆచార్య వినోభవే, అని రెండవ వ్యక్తి జవహర్లాల్ నెహ్రూ అన్నారు. ఆంధ్ర లో 1423 మంది వ్యక్తి సత్యాగ్రహం లో పాల్గొన్నారని పేర్కొన్నారు. మద్రాస్ లో టంగుటూరి ప్రకాశం పంతులు, బందరులో పట్టాభి సీతారామయ్య, పాల్గొన్నారని పేర్కొన్నారు. అప్పట్లో ఏపీసీసీ జనరల్ సెక్రటరీ గా కళా వెంకటరావు ఉండేవారని చెప్పారు. 1942 ఆగస్టు 8 వ తేదీన బొంబాయి లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగిందన్నారు. గాంధీజీ ప్రతిపాదించిన క్విట్ ఇండియా ఉద్యమం (భారత దేశం నుండి వైదొలగి పొండి) అనే తీర్మానం ఆమోదించారన్నారు. కిట్ ఇండియా విశేషాలు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యార్లగడ్డ రవీంద్ర, వడ్డి నాగేశ్వరరావు, మీసాల బాబీ, మహబూబ్ షకీలా, రెడ్డిబాబు, దేసినీడి ఉదయ్ భాస్కరరావు, మాచవరపు శివాన్నారాయణ, గోడి భాస్కరరావు, జైన్ సూర్యనారాయణ, కొడవళ్ళ వెంకట సుబ్బారావు, సాధనాల చిన సత్యనారాయణ, అప్పన శ్రీ రామ కృష్ణ, నాగేంద్ర ప్రసాద్, యర్రమిల్లి రాధా కృష్ణ, వారణాసి దొరబాబు, వల్ల మని కంట, నీతిపూడి బాల సత్యనారాయణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 9,10,11తేదీల్లో ఎస్వీఎస్ మ్యూజిక్ అకాడమీచే ఉచిత గాయనీ గాయకుల ఎంపిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక దానవాయిపేట ఫణీంద్ర స్కానింగ్ సెంటర్ పైన గల ఎస్వీఎస్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యాన ఈనెల 9,10,11 తేదీల్లో దేశభక్తి, జానపద పాటల సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ అమీర్ ఒక ప్రకటనలో తెలిపారు. 5దశాబ్దాల సంగీత పరిజ్ఞానం, ప్రముఖ సంగీత విద్వాంసుల మన్ననలు పొంది, ఎస్వీఎస్ సంస్థను స్థాపించి, 23 సంవత్సరాల సంగీత శిక్షణ అనుభవంతో , గత పదేళ్లుగా వర్ధిల్లుతున్న ఎస్వీఎస్ సంగీత విద్యా సంస్థ దశమ వార్షికోత్సవం , నూతన బ్రాంచి ప్రారంభోత్సవ శుభవేళ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ మూడు రోజుల్లో ఉదయం 10నుంచి గజిబిజి గపదని, రివర్స్ గేమ్ ఫేమ్ సోమ్లా నాయక్ (హైదరాబాద్)ఆధ్వర్యాన ఈ సెలక్షన్స్ జరుగుతాయని తెలిపారు. ఆడిషన్స్ లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ ఇస్తామని, ఈ పోటీల్లో ఎంపికైన వారికి 11వ తేదీ సాయంత్రం జరిగే సంగీత విభావరిలో అవకాశం కల్పిస్తామని అమీర్ తెలిపారు. వివరాలకు 9441448920 నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

### నూతన స్కూల్ కమిటీ చైర్మన్‌లు తమ బాధ్యతను

# సక్రమంగా నిర్వహించాలి





**పిగన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పి గన్నవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డిసత్యనా రాయణ మాట్లాడుతూ నిన్న జరిగిన స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలు రాజకీయాల కతీతంగా జరిగాయని ప్రశాంతంగా నిర్వహించి నందుకు నాయకులకు స్కూలు హెచ్ఎంలకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఎన్నిక కాబడిన వారు తమ బాధ్యతగా విద్యార్థుల హాజరు పట్టిక తో సహా మౌలిక వసతుల మీద దృష్టి పెట్టాలని మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ గారి పేరు పెట్టడం చాలా హర్షనీయమని మరోసారీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ టి విజయ శాఖ మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలల్లో ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని నూతనంగా ఎన్నిక కాబడిన చైర్మన్ లకు తెలిపారు గత ప్రభుత్వం హయాంలో రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చి స్కూళ్లను భ్రష్టు పట్టించారని ఈ ఎన్.డి.ఏ.కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు తావివ్వకుండా స్కూల్ చైర్మన్ ఎన్నిక జరిగిందని ఎమ్మెల్యే గిడ్డి అన్నారు. ఈ అభినందన సభలో కూటమి నాయకులు నామాన రాంబాబు. డొక్కానాథుబాబు. సిరిగినీడి వెంకటేశ్వరరావు. వాసంశెట్టి కుమార్. సంసాని పెద్దిరాజు సాధనాల వెంకట సత్యనారాయణ జాలం శ్రీనివాస రాజా మద్దా చంటిబాబు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మండపేట తహశిల్దార్ గా తేజేశ్వరరావు

# బాధ్యతల స్వీకరణ



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్:** మండపేట తహశీల్దార్‌గా పి తేజేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఎన్నికల ముందు కృష్ణాజిల్లా నుంచి బదిలీపై వచ్చిన తాహసిల్దార్ సురేష్ కుమార్ సొంత జిల్లాకు బదిలీ కాగా ఇప్పుడు తాజాగా తాహసి ల్దార్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో మండ పేట తహసిల్దార్‌గా తేజేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈయన 2019 ముందుకోటనందూరు, ముమ్మిడి వరం తహసిల్దార్‌గా పనిచేశారు. ఉమ్మడి జిల్లా కలెక్టరేట్‌లో ఏ ఓగా పనిచేశారు. చింతూరు తహసిల్దార్‌గా పనిచేశారు. 2019 తర్వాత రామచంద్రపురం తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వహిం చారు. విజయవాడ సెక్రటేరియట్ జిఏడిలో భాధ్యతలు నిర్వహిం చారు. 2024 ఎన్నికల్లో కృష్ణ జిల్లా కలెక్టరేట్‌లో సుపరింటెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు మండపేట తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. తహసిల్దార్ కార్యలయంలో ఆయనకు కార్యలయం డిటి అశోక్, ఎన్నికల డిటి బాబా, సిబ్బంది, విఆర్ఓ లు స్వాగతం పలికారు.



### ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు

# జన్మదిన వేడుకలు

#### ఆనంద్ (నాని) ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో
#### కేక్ కటింగ్, రక్తదానం, చీరలు పంపిణి ప్రజలకు అన్న సమర్పణ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆర్యాపురం అకిరా సెంటర్ లో సూపర్ స్టార్ మహేష్ బాబు 49వ జన్మదిన వేడుకలు ఆనంద్ (నాని) ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లంకా ప్రసాద్, హరిగోపాల్, టైరన్, చందు, తరుణ్, చిన్న, తేజ, శ్యాం, భరత్, సురేష్, శంకర్, సురేంద్ర, నారాయణ, మణికంఠ, అంజి, సాయి, విజయ్,తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన సిటీ ఇంచార్జి అత్తి సత్యనారాయణ,నగర తెలుగుదేశం పార్టీ నాయకులు దొండపాటి సత్యంబాబు, నగర ప్రముఖులు రామిరెడ్డి మురళి, అల్లూరి శేష నారాయణరావు, చింతం వీరబాబు, అథిదులుగా హాజరయ్యారు. డప్పు వాయిద్యాల నడుమ అతిథులు కేక్ కట్ చేసారు. రక్తదానం చేసారు. పేదలకు చీరల పంపిణీ, టి షర్ట్‌ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ నిర్మాతలు నష్టపోతే, తన సొంత డబ్బులతో భర్తీ చేసి, నిర్మాతల హీరోగా సూపర్ స్టార్ కృష్ణ పేరు తెచ్చుకున్నారని అందుకే డేరింగ్ అండ్ డాషింగ్ హీరోగా కృష్ణ నిలిచారని అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మహేష్‌బాబు కూడా నిర్మాతల హీరోగా కొనసాగుతున్నారని అన్నారు. మహేష్ బాబు సినిమాలు సందేశాత్మకంగా ఉంటాయని ఆయన చెబుతూ అందుకు తగ్గట్టు గానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తు న్నారని ప్రశంసించారు. మహేష్ ఫ్యాన్స్ కూడా భారీగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచు కోవడం అభినం దనీయమన్నారు. రామినీడి మురళి మాట్లాడుతూ మహేష్ బాబు ఎంతో ఉదాత్తతతో పేద పిల్లలకు గుండె ఆపరేషన్లు చేయిస్తూ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటు న్నారని ప్రశంసించారు. మహేష్ అభిమాని నాని ప్రతియేటా క్రమం తప్పకుండా మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేయడం అభియనందనీయమని అన్నారు. అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ చాలామంది హీరోలు వచ్చారు వెళ్లారు కానీ చాలామంది చిన్నపిల్లలకు ఆపరేషన్లు చేయించి, చిన్నారుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. మహేష్ బాబు సినిమాలు అద్భుత రికార్డులు సృష్టిస్తోందని, మురారి సెకండ్ రిలీజ్ సంచలనం సృష్టించిందని అన్నారు. నాని ఆధ్వర్యంలో మహేష్ వేడుకలు జరగడం అభినందనీయమని అన్నారు. మహేష్ బాబు అభిమానులు చేస్తున్న సేవా కార్యక్రమాలను దొండపాటి సత్యంబాబు, అల్లూరి శేష నారాయణరావు అభినందించారు. అనంతరం భారీ ఎత్తున అన్నదానం చేసారు.

### శంఖవరం విద్యా కమిటీల్లో

# జనసేన బలగం



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని 48 పాఠశాలలకు గురువారం జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికల్లో జనసేన పార్టీ తన ప్రత్యేకతను చాటుకున్నది. మండలంలోని 11 జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, 35 మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలలకు మేనేజ్మెంట్ కమిటీల ఎన్నికలు జరిగాయి. అయితే వీటిలో ఏకంగా 39 బడి సంఘాలను తెలుగు దేశం పార్టీ ఒంటరిగానే ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. మిగిలిన 9 బడి సంఘాల్లోనూ తెలుగు దేశం, జనసేన పార్టీలు రెండూ పొత్తులతో పోటీలోకి దిగి ఏకగ్రీవం చేసుకున్నాయి. అయితే శంఖవరంలో జనసేన పార్టీ నుంచి ఎన్నికైన విజేతల వివరాలను ఆ పార్టీ మీడి యాకు వెల్లడించింది. శంఖవరం లోని మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల మెయిన్ నుండి చైర్మనుగా రేలంగి అరుణశ్రీ, కో ఆప్షన్ సభ్యులుగా మామిడి వెంకటేష్, సభ్యునిగా బదిరెడ్డి సత్తిబాబు, అంబేద్కర్ నగర్ మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల నుండి సభ్యురాలుగా పులుగు ఉషాపావని, వైష్ణవం మాన్యం మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాల నుంచి సభ్యునిగా తుంగల సతీష్, కస్తూరిబా విద్యాలయ నుండి సభ్యునిగా మేడిబాల త్రిమూర్తులు, జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి కోఆప్షన్ సభ్యునిగా మేకల కృష్ణ, సభ్యునిగా కమ్మిలి కన్నయ్య, ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ నుండి సభ్యునిగా కొత్తెం ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నుండి ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కో ఆప్షన్ సభ్యులకు, సభ్యులకు, ప్రభుత్వం నుంచి నేరుగా ఎక్స్ అఫిషియో హొదాలో నియమితులైన కన్వీనర్లకూ ప్రత్తిపాడు నియోజకవర్గం జనజేన పార్టీ నేత మేకల కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన మద్దతుదారులు తెలుగు దేశం పార్టీతో కలిసి పొత్తు పెట్టుకుని ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వడానికి సహకరించిన ఎన్.డి.ఏ. కూటమి భాగస్వామ్య తెలుగుదేశం పార్టీ పూర్వపు ఉభయగోదావరి జిల్లాల సీనియర్ నాయకులు పర్వత సురేష్ కి పత్రికా ప్రకటన ద్వారా మేకల కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పాఠశాలల కమిటీలు ఏకగ్రీవ విజయానికి సహకరించిన తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలకు, జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైని కులు, ఆయా పాఠశాలల విద్యార్థుల తల్లి దండ్రులకు, ఉపాద్యాయుని, ఉపాద్యాయులకు, గ్రామ ప్రజలకు మేకల కృష్ణ ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు.

## ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావుకు ఖండవల్లి లక్ష్మీ ఆత్మీయ సత్కారం



రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ది ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా కూటమి తరపున తెలుగుదేశం పార్టీ పోటీ చేసి చల్లా ప్యానల్ ఘన విజయం సాధించింది. బ్యాంక్ చైర్మన్ గా గెలుపొందిన సీనియర్ నాయకుడు చల్లా శంకరరావును టిడిపి తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి ఖండవల్లి లక్ష్మి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శంకర్రావుకు సాలువ కప్పి సత్కరించారు. లక్ష్మితో పాటు టీడీపీ మహిళ నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందుకూరుపేట స్త్రీ శక్తి భవనంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా

**- సొసైటీ మాజీ తుర్రం రామకృష్ణ దొర,**

**దేవీపట్నం తాసిల్దార్ చలపతిరావు చేతుల మీదుగా ఆదివాసీ జండా ఎగురవేత**



దేవిపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:ఆగస్ట్ 9న,ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఇందుకూరుపేట గ్రామంలో ఉన్న స్త్రీ శక్తి భవనం పక్కన ఉన్న ఆదివాసి భవనం స్థలంలో ఆదివాసీ జెండా ఎగురవేశామని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,దేవీపట్నం తాసిల్దార్ చలపతిరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండల పరిధిలోని ఇందుకూరుపేట గ్రామంలోఉన్న స్త్రీ శక్తి కార్యాలయం పక్కన ఉన్న ఆదివాసి భవనం స్థలంలో ఉదయం ఆదివాసి జెండా ను ఇందుకూరుపేట సొసైటీ మాజీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర, దేవిపట్నం మండల తాసిల్దార్ చలపతిరావు చేతుల మీదుగా ఆదివాసి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ డివిజన్ నాయకులు చిచ్చటి శేషారావు ,ఎంఈఓ శిరసం బాలు దొర,ఆదివాసి మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకం బంగారుబాబు,ఆదివాసి ఉద్యోగ జేఏసీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఆదివాసి హక్కులు చట్టాలు జీవోలు పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఆదివాసి యువత యువకులపై ఉందన్నారు. అనంతరం దేవీపట్నం తాసిల్దార్ చలపతిరావుకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించమన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకం బంగారు బాబు,ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర,ఏటిఏ డివిజన్ నాయకులు చిచ్చడి శేషారావు,ఆదివాసి ఉద్యోగ జేఏసీ నాయకులు కుంజం శ్రీనివాస్ దొర,కంగాల పెంటన్న దొర,మడకం రామకృష్ణ దొర,పూసం రామన్న దొర,నడిపూడి ఎర్రం రెడ్డి,మన్నేపల్లి గోపాలకృష్ణ,కన్నం రాజు, ఎంఈఓ శిరసం బాలు దొర,కారం పోచమ్మ,మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి,సర్పంచ్ కోసు లక్ష్మణ్,మాజీ సర్పంచ్ కుంజం శివయ్య,మాజీ సర్పంచ్ సోదే వెంకన్న దొర,సర్పంచ్ వేట్ల విజయ,సిరసం పెద్దబ్బాయి,కలుం సూర్యప్రకాష్,సోదే నాగేశ్వరరావు, ఈఓపిఆర్డి, రెవిన్యూ అధికారులు,ఆదివాసి యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ జోన్ డి.ఎస్.పిగా బాధ్యతలు స్వీకరించిన కే. రమేష్



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్, ఐ.పీ.ఎస్.ని మర్యాద పూర్వకంగా కలసి, పుష్పగుచ్చాన్ని తూర్పుగోదావరి జిల్లా సెంట్రల్ జోన్ డి.ఎస్.పి కే. రమేష్ బాబు అందజేసారు. శుక్రవారం ఉదయం జిల్లాకు సెంట్రల్ జోన్డిఎస్పీ కే. రమేష్ బాబు బాధ్యతలు స్వీకరించి, అనంతరం జిల్లా ఎస్పీ ని కలిశారు. 1989 బ్యాచ్ కు చెందిన కే. రమేష్ బాబు మచిలీపట్నం డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తూ, ఇటీవల జరిగిన డీఎస్పీల సాధారణ బదిలీల్లో బాగంగా తూర్పుగోదావరి జిల్లా డి.ఎస్.పి (సెంట్రల్ జోన్) గా రావడం జరిగినది. ఈయన గతంలో 2016 నుంచి 2018 వరకు తూర్పుగోదావరి జిల్లా ఈస్ట్ జోన్ డిఎస్పీగా పని చేసిన అనుభవం ఉంది.

## నన్నయలో ఘనంగా అంతర్జాతీయ గిరిజన దినోత్సవం




రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ట్రైబల్ డే 2024 ను నిర్వహించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు, విశిష్టాతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఓ.ఎన్.జి.సి(ప్రొడక్షన్స్) జనరల్ మేనేజర్ పట్టాసి జగన్నాథరావు, కన్వీనర్ గా సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ కూచిపూడి డిప్లొమా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదికవి, ఆది విష్ణువు, ఆదివాసీ వంటి పేర్లకు అర్థాలు తెలియజేస్తూ ప్రకృతి ఒడిలో పర్యావరణ హితంగా జీవించే గిరిపుత్రులకు అంతర్జాతీయ ఆదివాసి గిరిజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. “ఇండిగేనోస్ యూత్ అస్ ఏజెంట్స్ ఆఫ్ చేంజ్ ఫర్ సెల్ఫ్ – డిటర్మినేషన్” అనే థీమ్ తో నేడు ప్రపంచ గిరిజన దినోత్సవం జరుగుతుందని, గిరిజన సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గిరిజన ప్రాంతాలలో యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ సెల్ తరుపున అవగాహన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు.

గిరిజన కల్చర్ ను పరిరక్షించే విధంగా డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. విద్యావేత్తలు, ఓ.ఎన్.జి.సి వంటి సంస్థల సహకారాలను తీసుకొని విశ్వవిద్యాలయం తరుపున మన పరిధిలో ఉన్న గిరిజన గూడాలలో మెరుగైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఓ.ఎన్.జి.సి జనరల్ మేనేజర్ పట్టాసి జగన్నాథరావు మాట్లాడుతూ విద్యార్థులు గిరిజనుడైన ఏకలవ్యుని వంటి ఆసక్తితో విద్యను అభ్యసించాలన్నారు. బ్రిటిష్ దొరలకు ఎదురునిలబడ్డ గిరిజన వీరులను, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను, రాష్ట్రపతి పదవిని చేపట్టిన ద్రౌపదీ ముర్ము వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గిరిజనులకు నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించి పెట్టుబడి దారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. గిరిజన ప్రాంతాలలో మార్కెట్ వసతులు కల్పించాలని సూచిస్తూ, గిరిజన చట్టాలను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో ఐ.టి.డి.ఎ అందిస్తున్న సేవలను తెలియజేస్తూ, వాటిని మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డా.పి.విజయనిర్మల, మాధవి మౌళి, ఎన్.ఎస్.ఎస్. పీఓలు డా.శీలం రాజ్యలక్ష్మీ, డా.ఎం.సుజాత, డా.ఆర్.ఎస్.వరహాలదొర, డా.బాలసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం

**గిరిజనులకు దుప్పట్లు, పండ్లు అందించిన**



చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:చింతూరు అడిషనల్ ఏ ఎస్పీ రాహుల్ మీనా చింతూరు మండలం లచ్చిగూడెం గ్రామాన్ని సందర్శించి లచ్చిగూడెం గ్రామ ప్రజలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పోలీస్ శాఖ ఎటువంటి సహాయం అందించాలో సంపూర్ణంగా అందించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. గంజాయి పంట పండించడం రవాణా చేయడం తాగడం నేరమని, గంజాయి కేసుల్లో ఇరుక్కుని యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం గ్రామస్తులకు దుప్పట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గజేంద్ర కుమార్, చింతూరు ఎస్ఐ శ్రీనివాస్, డొంకరాయి ఎస్ఐ శివకుమార్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహంపై టీడీపీ మూకల దాడులు అమానుషం

**విగ్రహంపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ....**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:విజయవాడ నడిబొడ్డులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై టిడిపి మూకల దాడులు అమానుషమని మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రూ 430 కోట్లతో అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు, లోకేష్ ల ప్రోద్బలంతో పసుపు మూకలు విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి తరలించారని ఆరోపించారు. విగ్రహం శిలాఫలకంపై ఉన్న వైయస్ జగన్ పేరును తొలగించడాన్ని ఆయన తప్పుపట్టారు. దీనికి బాధ్యులేని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ, విదేశాల్లో అంబేద్కర్ ను కీర్తిస్తుంటే టీడీపీ మూకలు దాడులకు తెగబడ్డారని అన్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## కోలాహలంగా యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం

**- జిల్లా అధ్యక్షుడు బిల్డర్ బాబి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన యువత**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవాన్ని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు ఆదేశాల మేరకు మంగళవారపు పేటలో జరిగిన కార్యక్రమంలో తొలుత బాబి యూత్ కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా యవతతో కలిసి ఆ ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిల్డర్ బాబి మాట్లాడుతూ కాంగ్రెస్ లో ప్రధాన మంత్రి అయినా,కేంద్ర మంత్రి అయినా మొదట యువజన కాంగ్రెస్ లో చురుకుగా పని చేసి అనుభవం సాధించిన వారేనని, దేశానికి ఎంతోమంది నాయకులను, ప్రజాప్రతినిధులను అందించిన చరిత్ర యువజన కాంగ్రెస్ కు ఉందన్నారు. కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. 2029 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ మెజారిటీ సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆశాభావంవ్యక్తంచేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సున్నం చంద్రశేఖర్, గురుమూర్తి,తుమ్మూరి విజయ్,దల్లి వెంకటేశ్వరరావు, కాకి భాస్కరరావు,కౌజుల సాయి,నాగసాయి,కుప్పిలి యువకిషోర్, గణేష్,గౌతమ్, మోహన్, రమేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలిన వారి పంచకట్టు మహోత్సవంలో ఎమ్మెల్యే

**బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి**



సీతానగరంవిశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామంలో గల జి ఎస్ ఎన్ కన్వెన్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా జరిగిన పోలిన వారి పంచకట్టు మహోత్సవానికి పోలిన లక్ష్మణరావు, స్వాతి దేవి ప్రత్యేక ఆహ్వానం మేరకు వేడుకలో పాల్గొని చి. ఖర్షక్ సాయి భవిత్ ను ఆశీర్వాదములతో దీవించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నేను నా కుటుంబం ఎంతో మానసిక క్షోభ అనుభవిస్తున్నాం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవ పురం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం అయినట్లు వస్తున్న వార్తల పట్ల నేను నా కుటుంబ సభ్యులు ఎంతో మానసిక క్షోభ అనుభవిస్తున్నాం. ప్రస్తుతం నిధులు దుర్వినియోగం జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై అధికారులు విచారణ చేయుచున్నారు. ఈ విచారణలో భాగంగా నేను తెలిపిన అభ్యంతరాలను మరియు విన్నపాలను అధికారులు పరిగణలోకి తీసుకుంటారని భావిస్తున్నాను. అధికారులు విచారణ జరిపిన తరువాత వెలువరించే ఏ నిర్ణయానికైనా నేను స్వీకరిస్తాను. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం విజయం సాధించాక రఘుదేవ పురం గ్రామపంచాయతీ పాలనాపరమైన వ్యవహారాల్లో చాలా మార్పులు వచ్చాయి. వార్డు సభ్యులైన కాండ్రు శ్రీనివాసరావు,యలమాటి వీర్రాజు వీరిద్దరూ కుమ్మక్కై నన్ను ఎలాగైనా సర్పంచి పదవి నుండి దూరం చేయాలని వాళ్లు చేయని ప్రయత్నం లేదు .పాలనాపరమైన వ్యవహారాలు మొత్తం కాండ్రు శ్రీనివాసరావు చూసుకుంటూ నన్ను మాత్రం నామమాత్రపు సర్పంచిని చేశారు. గ్రామపంచాయతీ నియమ నిబంధనలకు తిలోదకాలిచ్చి అదనపు సిబ్బందిని నియమించడం, గ్రామ పంచాయితీ ఆమోదంతో నిర్ణయించిన డంపింగ్ యార్డ్ ను ఇష్టానుసారంగా మార్చివేసి వేరే ప్రాంతానికి తరలించడమే కాకుండా, గ్రామంలో పారిశుద్ధ పనులను కూడా సరిగ్గా నిర్వహించడం లేదు. మీరు ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నిస్తే నాపై నాపై తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేయడం, తన అనుచరగణంతో ప్రతిరోజు గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి ఒక భయానక యుద్ధ వాతావరణం సృష్టిస్తున్నారు. 2024 జూన్ 4 వ తేదీ నుండి రఘుదేవపురంగ్రామపంచాయతీ కార్యాలయంలో ఏమి జరుగుతుందో ఇటు సర్పంచికి గాని అటు పంచాయితీ కార్యదర్శి గాని తెలియజేయడం లేదంటేనే పరిస్థితి ఎంత చేయిదాటిపోయిందో అర్థం చేసుకోండి. ఈ విషయాన్ని అధికారులకు పంచాయతీ శాఖ కమిషనర్ కు పలుమార్లు తెలియజేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అధికారులు వెంటనే స్పందించి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరడమైనది.



# ఆర్టికల్ 341 సవరణ లేకుండా వర్గీకరణ సాధ్యం కాదు

**- పోలవరానికి దిక్కేలేదు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తానని రైతుల్ని మోసం చేస్తున్న చంద్రబాబు - కమిషన్ల కోసమే కొత్త ప్రాజెక్టులు తెరపైకి తీసుకొస్తున్న చంద్రబాబు**

**- ఆర్ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు చెల్లించకుండా పోలవరం ఎలా కడతారు**

**- మాజీ ఎంపీ హర్ష కుమార్**



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :ఆర్టికల్ 341 రాజ్యాంగ సవరణ లేకుండా వర్గీకరణ సాధ్యం కాదని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రాజమండ్రి రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూచంద్రబాబు క్యాబినెట్ సమావేశంలో వర్గీకరణ అంశం లేవనెత్తారని అన్నారు. చంద్రబాబు జిల్లా ల వారీగా వర్గీకరణ చేస్తామంటున్నారని చంద్రబాబు జ్ఞాని అనుకుంటున్నారా అజ్ఞాని అనుకుంటున్నారా తెలియడం లేదని అన్నారు. వర్గీకరణ పై రాజ్యాంగ సవరణ చేయాలంటే 2/3 వంతు మెజార్టీ అవసరమని తెలిపారు. పార్లమెంట్లో మోడీకి మెజార్టీ లేదని వివరించారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు నితీష్ కుమార్, మాయావతి తదితర నేతలు సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రధాని మోడీ, ఆశ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్రపూరితంగా సుప్రీంకోర్టు తీర్పును ఇప్పించాలని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ తీర్పు అంశంలో క్రిమిలేయర్ విధానం తీసుకురావడం రిజర్వేషన్లు ఎత్తివేసే విధానంలో భాగమని అన్నారు. కేంద్రం అధికారాన్ని గుప్పెట్లో పెట్టుకుని రాష్ట్రాలకు అధికారాలు ఇస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆర్టికల్ 341 వ్యతిరేకంగా రాష్ట్రాలకు ఎలా అధికారం ఇస్తారని ప్రశ్నించారు. రిజర్వేషన్ ఎత్తేసే విధంగా సుప్రీం కోర్టు తీర్పు ఉందని వివరించారు. ఒక ముఖ్యమంత్రి , జ్ఞాని లాగా చంద్రబాబు మాట్లాడాలని అన్నారు. ప్రజలకు జగన్ పై వ్యతిరేకతే తప్ప, ఎన్నికల్లో మీది సరైన గెలుపు కాదని అన్నారు. నదులు అన్ని సన్మానం చేస్తామని చంద్రబాబు నాయుడు ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. నదుల అనుసంధానం సాధ్యం కాదని తెలిపారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం మాత్రమేనని గుర్తించుకోవాలని తెలిపారు. హంద్రీనీవా, కావేరి ప్రాజెక్టులు నిర్మాణానికి 25 వేల కోట్లు ఖర్చు పెడతారంటా, పోలవరానికే దిక్కులేదు మళ్ళీ కొత్త ప్రాజెక్టులు ఇలా కడతారని ప్రశ్నించారు. చంద్రబాబు ఏ పని చేసిన కమిషన్ల కోసమే చేస్తారని కొత్త ప్రాజెక్టులు కడతానని చంద్రబాబు ప్రకటించడం కమీషన్ల కోసమే తప్ప మరొకటి కాదని అన్నారు. చంద్రబాబు పోలవరం నిర్మించడం వలన, డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయిందని అన్నారు. జగన్ అనవసర గైడ్ బండ్ కట్టి ప్రజా ధనం వృదాచేసారని విమర్శించారు. పోలవరం నిర్మాణంలో నష్టం ఎవరు పూరిస్తారు ? ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా పోలవరాన్ని ముందుకు ఎలా తీసుకువెళతారని ప్రశ్నించారు. ప్రాజెక్టు పేరుతో కమిషన్లు దొబ్బేయడం చంద్రబాబు మానేయాలని కోరారు. డయాఫ్రమ్ వాల్ కట్టిన దొంగలు, ఇతర నష్ట పరిచిన వారి నుండి నష్ట పరిహారం వసూలు చెయ్యాలని డిమాండ్ చేశారు. పోలవరాన్ని చంద్రబాబు దోచుకుతినేసారని ఆ విషయం తెలియక జగన్ పట్టించుకోలేదని వాపోయారు. ఎన్నికల్లో దేశాన్ని కుదిపేసిన డ్రగ్స్ అంశం 25 వేల కేజీల కొకైన్ సిబిఐ ప్రకటించిన తరువాత అధికారపక్షం, ప్రతిపక్షంలో పై పరస్పర ఆరోపణలు చేసుకున్నాయి తప్ప దోషులు ఎవరో తేల్చలేదని అన్నారు. 50 వేల కోట్ల రూపాయిల విలువ చేసే డ్రగ్స్ ఏమి అయ్యాయని అన్నారు. సిబిఐ ఎందుకు మౌనంగా ఉంది. చంద్రబాబుకు డ్రగ్స్ అంశంలో ప్రమేయం ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు. మౌనం వీడకపోతే మోదీ, అదానికి డ్రగ్స్ అంశంలో సంబంధం ఉందని ప్రజలు భావిస్తారని అన్నారు. చంద్రబాబు కు అసలు బుద్ధి ఉందా, ప్రతిపక్షంలో ఉండగా దళితులపై దాడులు జరిగాయని ఇప్పుడు మౌనంగా ఎందుకు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో అత్యంత సీనియర్ శాసనసభ్యుడు చిన్నతంగా ప్రవర్తిస్తుంటే సిగ్గేస్తుందని అన్నారు. మురమండ గ్రామంలో అందరూ ప్రజాప్రతినిధుల విరాళాలతో నిర్మించిన చెరుకూరి కళ్యాణమండపం పై సీనియర్ నేత చర్యలు, సిగ్గుమాలిన పనులుగా ఉన్నాయని అన్నారు. చెరుకూరి కళ్యాణ మండపం మర్యాదగా పంచాయితీకి అప్పజెప్పలని లేకుంటే గ్రామ ప్రజలు అందరికీ చెందవలసిన కళ్యాణ మంటపం పై ఉద్యమిస్తామని అన్నారు. ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం 1గంటకు విజయవాడ లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశం బసవ పున్నయ్య ఆడిటోరియం లో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఎస్సీవర్గీకరణకు వ్యతిరేక వాదులందరూ హాజరుకావాలని కోరారు.

## గిరిజన సంపూర్ణ హక్కుల సాధనకు నినదించాలి

**పెదమల్లాపురంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం**



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి సంవత్సరం ఆగస్టు 9 న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించింది. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని వేళంగి, పెదమల్లాపురం, గౌరంపేట పంచాయతీల పరిధిలోని ఉప ప్రణాళికా ప్రాంతంలోని 16 గిరిజన గ్రామాల ప్రజలూ కలిసి పెదమల్లాపురం కేంద్రంగా ఆదివాసీ దినోత్సవాన్ని ఏటేటా క్రమం తప్పకుండా అడవి బిడ్డల సంస్కృతీ, సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ శుక్రవారం కూడా స్థానిక రామాలయం సమీపంలోని స్వాతంత్ర్య సమర యోధుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు విగ్రహం వేదిక వద్ద నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి కొండ దొర, కోయ దొర, వేటగాడు, ఆదివాసీ తదితర గిరిజన సంప్రదాయ వేషధారణ రీతుల్లో ప్రజలు పిల్లలతో సహా డప్పు, డోలు, రుంజ వంటి సంగీత పరికరాల సంగీత, నృత్య, గానాలతో జన ప్రదర్శన నిర్వహిస్తూ వేడుక వేదిక వద్దకు చేరుకున్నారు. ఆదివాసీ హక్కుల పరి రక్షకుడు అల్లూరి స్మృత్యర్థం ఆయన ప్రతిమను పూల మాలలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివాసీ సంప్రదాయక ఆకుపచ్చ వర్ణ పతాకాన్ని ఆత్మ విశ్వాసంతో సగౌరవంగా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. భారత దేశానికి స్వాతంత్ర దినోత్సవం ఎంతటి సమున్నత మైనదో ప్రపంచ ఆదివాసీ (హక్కుల పునరుద్ధాటన) దినోత్సవం కూడా అంతటి ప్రాముఖ్య మైనదని వక్త శంఖవరం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బచ్చల గంగ పేర్కొన్నారు. భారతదేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపది ముర్ము కూడా మన ఆదివాసి బిడ్డ కావడం మనకు గర్వకారణమని కొనియాడారు. మన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులైన విద్యా, వైద్యం, సంక్షేమం వంటి అభివృద్ధి పథకాలను అందిపుచ్చు కోవాలని, ఉపయోగించు కోవాలని ప్రధాన ఉపాధ్యాయులు గాము వెంకట్రావు గిరిజన ప్రజలను ఉద్దేశించి పిలుపును ఇచ్చారు. గిజన హక్కులు, పరిరక్షణ కోసం గిరిజన నాయకులు ఓర్తా ముసలయ్య మాట్లాడుతూ ఈ వేడుక వేదికగా ప్రజల్లో చైతన్యం నింపుకుని, గిరిజనుల సంపూర్ణ హక్కులను సాధించు కోవాలని, గిరిజన సంపూర్ణ హక్కుల సాధనకు పోరాడుతూ నినదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదమల్లాపురం గిరిజన ఉన్నత పాఠశాల, గిరిజన పంచాయతీ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గిరిజన నాయకులు కించి అప్పలకొండ, భూసరి బాలరాజు, జర్తా వెంకటరమణ, మాడెం లక్ష్మణరావు, జర్తా రాంబాలు, తరుం నాగేశ్వరరావు, బోడోజు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ళను తినేస్తున్నదని కుక్కను తుపాకీతో చంపేశాడు...!


**చివరకు బందిఖానా పాలయ్యాడు**



శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ తాను పెంచుకుంటున్న కోళ్ళను కొంత కాలంగా తినేస్తున్నదన్న బాధతో తన వద్ద నున్న సింగిల్ బ్యారెల్ చెక్క నాటు తుపాకీతో కుక్కను కాల్చి చంపిన నేరానికి ఎరక్కపోయి ఓ గిరిజనుడు పోలీసు బందీఖానా పాలైన ఉదంతమిది. ఈ ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని వేళంగి గిరిజన గ్రామంలో గురువారం రాత్రి 9.45 గంటలకు జరిగింది. ఈ దుర్ఘటనపై పూర్తి వివరాలను పోలీసు స్టేషన్లో శుక్రవారం పెద్దాపురం డిఎస్పీ కె.లలిత కుమారి స్థానిక మీడియాకు వెల్లడించారు. వేళంగిలోని జగన్నాథం వెంకట శివకు చెందిన పెంపుడు కుక్కను అదే గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ మొండి రాజు తన వద్ద నున్న చెక్క నాటు తుపాకీతో కాల్చి చంపాడు. మొండి రాజు ఉద్దేశ్యపూర్వకంగా చేసిన ఈ నేరం విషయంపై దర్యాప్తులో భాగంగా రాజుని అన్నవరం పోలీసులు అదుపులో తీసుకున్నారు. అతనిపై శుక్రవారం ఉదయం 10 గంటలకు కేసు నమోదు చేసారు. అతని నుంచి నిషేధిత సింగిల్ బ్యారెల్ చెక్క నాటు తుపాకీని, సీసపు మందు గుండ్లను, గన్ పౌడరును, ఇతర సామగ్రిని అంతా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతన్ని విచారించగా... ఆ నాటు తుపాకి తన అన్న మొండి రమణకి చెందిందని, అతను చనిపోయినప్పటి నుండి ఆ నాటు తుపాకీని తాను అప్పుడప్పుడూ చిన్న చిన్న జంతువుల వేటకు ఉపయోగిస్తున్నట్లు, గత కొంత కాలంగా జగన్నాథం వెంకట శివకి చెందిన పెంపుడు కుక్క తాను పెంచుకుంటున్న నాటు కోళ్ళను పలుమార్లుగా చంపేస్తూ వస్తోందని, అందుకే ఆ బాధతో తాను ఆ కుక్కను ఆ నాటు తుపాకీతోనే కాల్చి చంపానని తన నేరాన్ని పోలీసుల ముందు అంగీకరించాడు. నిందితుడిపై 248/2024 యు/%వా% 325, 351 (2) (3) సెక్షన్లు, భారత పేరు సంహిత, ఆయుధాల చట్టం 1959లోని 27 (2) ప్రకారం క్రిమినల్ కేసును నమోదు చేశారు. ఈ మీడియా సమావేశంలో ప్రత్తిపా డు సిఐ. యం. శేఖర్ బాబు, అన్నవరం ఎస్ఐ.వి.కిశోర్, అన్నవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా పాత్రికేయుడు "జాలాది"ఏకగ్రీవం

రావులపాలెం విశ్వం వాయిస్ ,ఆగస్టు 9/2024 :కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం మండల పరిధి పొడగట్లపల్లి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల ఎస్ ఎమ్ సి చైర్మన్ గా పాత్రికేయుడు జాలాది సహదేవుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ప్రజా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాల లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ కి ఎన్నికలను మండల విద్యాశాఖాధికారి బైర్రాజు శ్రీనివాసరాజు,ఎంపిడిఓ ఏ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు నేతి వంశీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో చైర్మన్ గా జాలాది సహదేవుడు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఎస్ ఎమ్ సి చైర్మన్ జాలాది మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని విద్యారంగాన్ని విధి విధానాలతో అన్ని విధాల ఇంప్లిమెంటేషన్ చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభివృద్ధి విషయంలో మనగ్రామాన్ని ముందు వరుసలో చూస్తారని స్కూలుకు కావలసిన అవసరాలు ఎమ్మెల్యే బండారు సహకారంతో పూర్తిస్థాయిలో ఉండే విధంగా తన వంతు కృషి చేస్తాన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు అల్లూరి కృష్ణంరాజు,గోపిశెటట్టి సత్తిబాబు,ఎంపిటిసి సఖినాల నాగజ్యోతిగణపతి,మాజీ సర్పంచ్ లు మారే బుద్ధుడు, కుడుపూడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి జనిపిరెడ్డి కేశవరావు,సరిపెల్ల ఘటోద్గజుడు,జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు భూపతిరాజు



రామరాజు,వార్డు సభ్యులు కంచర్ల కిట్టయ్య,వీటి రాంబాబు, కొండిపర్తి శ్రీనివాస్, పులగం ప్రసన్న,జాలాది సహదేవుడు,పట్టా సత్యానందం,నాయకులు అల్లూరి ప్రకాశరాజు,వెలుగొట్ల త్రిమూర్తులు,అల్లూరి సత్యనారాయణ రాజు,అల్లూరి సూర్యనారాయణ రాజు,కుంచనపల్లి దొరబాబు, గోపిశెట్టి రామ చంద్రుడు,మాగాపు యేసు,తమ్మయ్య,వీటి రాజు,చిలకమర్తి శివ కృష్ణ,జనిపిరెడ్డి పెదకాపు, కొడిపపర్తి రాజు,జాలాది అర్జునరావు,పోలవరపు శ్రీనివాస్,పితాని వెంకన్న,మారే ఆనంద కుమార్,పమ్మి సుబ్బయ్య, పమ్మి నరసింహ,చిక్కాల సత్తియ్య,నూకపెయ్యి ఆనందకుమార్,పులిదిండి నాగ భూషణం,సరిపెల్ల జగన్,యువనాయకులు పోలవరపు ఆంజనేయులు, జాలాది చిన్ని,రాగి ఆంజనేయులు,సరిపెల్ల నవీన్,చాగంటి చిన్న,జాలాది తులసి,జాలాది ధర్మారావు,ఉపాధ్యాయులు, అధికసంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గోరంట్లను కలిసిన గొట్టిముక్కల



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:మాజీ మంత్రి, రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు, ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరిని గురువారం ఎంఎల్ఏ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గొట్టిముక్కల అనంతరావు. అత్యాచార, పౌరహక్కుల చట్టాలను జిల్లాలో అమలు చేసేవిదంగా చర్యలు చేపట్టాలని అనంతరావు కోరారు. అనంతరం శాలువా మరియు మొమెంటోతో గోరంట్లను సత్కరించారు.

## పాడి, పశు సంపద అభివృద్ధి కి ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు:**

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :పశువులు అభివృద్ధి కి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. బోడసకుర్రు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం పశువుల దాన ఎమ్మెల్యే ఆనందరావు చేతులు మీదగా పంపిణీ చేసారు. వరదలు వల్ల పశు గ్రాసం ఇబ్బందులు లేకుండా పశువుల దానా ను ఉచితంగా గా పంపిణీ చేసారు. మండలం లొని బోడసకుర్రు, గోపాయిలంక, గోడి, రెబ్బన పల్లి గ్రామాల్లో 372 పశువులకు ఒక లక్ష యేభై ఎనిమిది వేల రూపాయలు విలువైన దానా ను పంపిణీ చేసారు. ఆనందరావు మాట్లాడుతూ స్లుయెజ్ మరమ్మాత్తులకి 80 లక్షలు రూపాయలు ఎస్టిమేట్ వేసి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామనయుడు కి ఇవ్వడం జరిగిందని. స్లుయెజ్ వల్ల వరదల సమయం లో ప్రజలకు, రైతులకు నష్టం లేకుండా ఉండాలంటే వరద నీరు గోదావరి నుండి డ్రైన్ లోకి, డ్రైన్ నుంచి గ్రామాల్లోకి వెళ్లకుండా స్లుయెజ్ మరామ్మత్తులు చేపట్టాలని ఆయిన ద్రుష్టి కి తీసుకెళ్లారు. స్లుయెజ్ మారామ్మాత్తులకి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గోకుల షెడ్ లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. బోడసకుర్రు గ్రామ పంచాయతీ హెల్త్ సెంటర్ రైతు భరోసా కేంద్రం అన్ని కూడా అద్దె భవనం లో నడుస్తున్నాయని అన్ని కూడా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆనందరావు ని సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి కోరారు. ప్రభుత్వం



ఏర్పడి రెండు నెలలు నాలుగు రోజులు అయ్యిందని పెన్షన్ లు, పెంపు దల, ఉద్యోగస్తుల జీతాలు సకాలం లో ఇవ్వడం జరుగుతుందని, అలాగే సంక్షేమ పథకాలు గ్రామం లో రోడ్డు లు డ్రైనేజ్, మౌలిక వసతులు త్వరలో చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆనందరావు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కృష్ణ మోహన్,మండల పశు వైద్య అధికారి ఎమ్ వి వి ఎస్ ఎల్ నారాయణరావు,ఆర్ ఐ మెడిద దుర్గ శ్రీను, ఎంపీపీ ఇళ్ల శేషారావు, జడ్పీటీసీ కొనుకు గౌతమీ,టీడీపీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చింత శ్రీను,జనసేన గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రోళ్ల శ్రీను, కార్యదర్శి దుర్గ శ్రీనివాస్,మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పశ్చిమాల ఏడుకొండలు, టీడీపీ, జనసేన,బి జె పి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సుస్వాగతం.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ తాసిల్దార్ గా వి సుస్వాగతం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కృష్ణా జిల్లా నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈయన గతంలో రాజమహేంద్రవరం అర్బన్ లో పనిచేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, వీఆర్వోలు తదితరులు సుస్వాగతానికి పుష్పగుచ్చం అందచేసి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిబాబు, మండల విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి సర్పంచుల శిక్షణా కార్యక్రమం:

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లవరం మండలం లోని 21 గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు కు ఆగస్టు 12 నుండి 14 వరకు ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గం వరకు 15 వ అర్థిక సంఘం నిధులు వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ, రికార్డ్స్ నిర్వహణ వంటి అంశాల పై రిసోర్స్ పర్సన్ లు శిక్షణ ఇస్తారు .ఈ శిక్షణా కార్యక్రమం సర్పంచులు అందరూ విధిగా 3 రోజు లూ హాజరు అయ్యేలా చూడాలని కార్యదర్శులను ఎంపిడిఓ ఆదేశించారు. శిక్షణ వివరాలు ట్రైనింగ్ మేనేజ్మెంట్ పోర్టల్ లో నమోదు చేయాలని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ ఓ బి .లక్ష్మణ రావు, కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారయణ, శ్రీనివాస్, రామచంద్ర మూర్తి, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో నమూనా ఎన్నికలు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని ఏపీ మోడల్ స్కూలులో నందు ఎన్నికల వాతావరణం నెలకొంది. పాఠశాలలో విద్యార్థుల అవగాహన కోసం నమూనా ఎన్నికల(మాక్ ఎలక్షన్స్)ను శుక్రవారం నిర్వహించారు. ఎస్పిఎల్, ఏఎస్పిఎల్, స్పోర్ట్స్ సెక్రటరీ, ఉమెన్స్ సెక్రెటరీ ఎన్నిక తోపాటు హౌస్ కెప్టెన్, హౌస్ వైస్ కెప్టెన్ విభాల్లో విధుల నిర్వహణకు ఎన్నికలు జరిగాయి. పాఠశాలలోని విద్యార్థులను పంచభూతాల పేర్లతో జ్వాలా (ఎరుపు), జల (నీలం), ఉర్వి (పచ్చ), అంబర్ (కాషాయం), అనిలా (తెలుపు) అని విభజిస్తూ ఎస్.పి.ఎల్ గా జి.కిషోర్, ఏ.ఎస్.పి.ఎల్ గా బి.వీరదుర్గ, ఉమెన్ సెక్రటరీగా పి.బిందు శ్రీలక్ష్మి, స్పోర్ట్స్ సెక్రటరీగా వై.సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో విద్యార్థి ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికలు ద్వారా భవిష్యత్తులో ఓటు హక్కును వినియోగించుకునే విధానాన్ని, నాయకత్వ లక్షణాలను విద్యార్థులు అవగాహన చేసుకున్నారు. ఈ ఎన్నికల అధికారులుగా కే.కోటేశ్వరరావు, పి.పార్వతి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం ఎంఈఓలు సూరిశెట్టి వెంకట రమణ, కే.గోవింద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కే.కృష్ణవేణి, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జి.లక్ష్మీ జ్యోతి, వైస్ చైర్మన్ ఈ.శివశంకర్, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## టాక్స్ టెర్రరిజం !

కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, ఈ ఏడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుంటున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ఈ సంఖ్య మరింత పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. ఈ ఏడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్ట్రాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు.

మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## క్యాంపస్‌లో హిజాబ్ !

తెలిసిందే. హిజాబ్, బుర్కా, నఖాబ్ లకు క్యాంపస్ లో అనుమతి లేదని తెలిపింది! అయితే.. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేసింది. ఈ సందర్భంగా ఈ సర్క్యులర్ పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం సంచలన వ్యాఖ్యలు చేసింది. క్యాంపస్ లో హిజాబ్ ధరించడాన్ని నిషేధిస్తూ కాలేజీ ఇచ్చిన సర్క్యులర్ పై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా.. మతపరమైన గుర్తింపు హిజాబ్ తోనే కాదన్నట్లుగా... విద్యార్థుల పేర్లతో కూడా వారి మతమరమైన గుర్తింపు బయటపడట్లేదా అని ప్రశ్నించింది. ఇదే క్రమంలో... అమ్మాయిలకు వారు ధరించే దుస్తులను ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని అభిప్రాయపడింది. వారు ధరించే దుస్తులను ఎంపిక చేసుకునే విషయంలో అమ్మాయిలకు స్వేచ్ఛ ఉండాలని.. ఈ విషయంలో కళాశాలలు వారిని బలవంతం చేయకూడదని సుప్రీంకోర్టు తెలిపింది. ఇదే సమయంలో... దేశంలో అనేక మతాలు ఉన్నాయని చెబుతూ... వారి మతపరమైన గుర్తింపు విద్యార్థుల పేర్లతోనే బయటపడటం లేదా?.. అలాగని ఇకపై విద్యార్థులను నంబర్లతో పిలిస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. ఇదే సమయంలో... క్యాంపస్ లో ఎటువంటి మతపరమైన కార్యక్రమాలకు అనుమతి లేదని తెలిపిన సుప్రీంకోర్టు... ఈ మధ్యంతర ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే సదరు విద్యా సంస్థ కోర్టుకు వెళ్లేందుకు స్వేచ్ఛ కల్పించింది. అనంతరం దీనిపై నోటీసులు జారీ చేస్తూ నవంబర్ 18లోగా తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. కాగా... క్యాంపస్ లో హిజాబ్, నిఖాబ్, బుర్కా, క్యాప్ వంటివి వాటిని ధరించకూడదంటూ ముంబైలోని ఎన్.జీ. ఆచార్య అండ్ డీకే మరాఠీ కాలేజీ ఇటీవల ఓ సర్క్యులర్ జారీ చేసింది. అయితే.. దీన్ని సవాల్ చేస్తూ కొన్ని విద్యార్థి సంఘాలు బాంబే హైకోర్టును ఆశ్రయించారు. అయితే... ఈ సందర్భంగా కాలేజీ తీసుకున్న నిర్ణయాన్ని మహారాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. దీంతో... హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వారు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారించిన అత్యున్నత న్యాయస్థానం పై విధంగా రియాక్ట్ అయ్యింది.

## మళ్లీ బంగ్లాకు హసీనా ?

చాలా అరుదు. ఒకవేళ వచ్చినా కొన్ని సంవత్సరాల తర్వాతనే. ఉదాహరణకు పాకిస్థాన్ ప్రధానమంత్రిగా పదవీచ్యుతుడైన నవాజ్ షరీఫ్ దుబాయ్, లండన్ లో పదేళ్లుపైగా కాలం గడిపారు. రెండేళ్ల కిందట శ్రీలంక నుంచి పరారైన గొటబాయ రాజపక్స ఇంకా తిరిగొచ్చారో లేదో తెలియదు.. ఇలా చెప్పుకొంటూ పోతే చాలామంది ఉంటారు. కానీ, నాలుగు రోజుల కిందట తిరుగుబాటుతో బంగ్లాదేశ్ ను వీడిన మాజీ ప్రధాని షేక్ హసీనా మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరించనున్నారు. బంగ్లాదేశ్ లో ఈ ఏడాది జనవరిలో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అందులో ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) పాల్గొనలేదు. దీంతో షేక్ హసీనా సారథ్యంలోని అవామీ లీగ్ 85 శాతం పైగా ఓట్లతో గెలుపొందింది. హసీనా వరుసగా నాలుగోసారి అధికారం చేపట్టారు. కానీ.. రిజర్వేషన్ల వివాదం నేపథ్యంలో ఆరు నెలల్లోపే తీవ్ర ఆగ్రహం మూటగట్టుకున్నారు. ఆందోళనలు అల్లర్లుగా మారి విధ్వంసం చోటుచేసుకుంది. ఆఖరికి హసీనా కట్టుబట్టలతో దేశం విడిచారు. యూకే వెళ్లేందుకు ప్రయత్నించినా.. అనుమతి రాకపోవడంతో భారత్ లో ఆగిపోయారు. నాలుగు రోజులుగా చెల్లెలు రెహానాతో కలిసి ఢిల్లీ సమీపంలోని రహస్య ప్రదేశంలో ఉంటున్నారు. కాగా, హసీనా తిరిగి స్వదేశానికి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో ఉంటున్న హసీనా కుమారుడు సజీబ్ వాజెద్ జాయ్ తన తల్లి భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. నోబెల్ గ్రహీత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలో గురువారం బంగ్లాలో ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటైంది. ఇందులో పలువురు సలహాదారులూ ఉన్నారు. దేశంలో సైనిక పాలనకు అవకాశం లేనట్లేనని దీంతో స్పష్టమైంది. కాగా, యూనస్ త్వరలోనే ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు సమాచారం. ఆపద్ధర్మ ప్రభుత్వం నుంచి ఎన్నికల ప్రకటన రాగానే.. హసీనా స్వదేశానికి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. తన తల్లి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు హసీనా కుమారుడు సజీబ్ చెప్పారు.

**హసీనా పార్టీ లేకుండానే..? :** బంగ్లాలో ఎన్నికలు నిర్వహించినా హసీనా పార్టీ అవామీ లీగ్ పాల్గొనే చాన్స్ ఉంటుందా? అనేది సందేహమే. బద్ధశత్రువైన బీఎన్పీని ఇన్నాళ్లు తొక్కిపెట్టారు హసీనా. ఇప్పుడు ఆ పార్టీకి అనుకూల పవనాలు కనిపిస్తున్నాయి. రెండు రోజుల కిందట జరిగిన ఢాకా బీఎన్పీ ర్యాలీలో లక్షలాది జనం పాల్గొన్నారు. ఇక ఆపద్ధర్మ ప్రభుత్వంలో హసీనా పార్టీకి చోటు దక్కలేదు. ఇక సాధారణ ఎన్నికల్లో పోటీకి అడ్డంకులు లేకున్నా.. మొన్నటి బీఎన్పీ ర్యాలీ పరోక్షంగా హసీనా పార్టీపై ఉన్న తీవ్ర ప్రజాగ్రహాన్ని చాటుతోంది. అంటే.. గెలవడం అసాధ్యం.

## పీ-4 ఫార్ములా !


ఇటీవల కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు ప్రత్యేకించి పీ4 గురించి ప్రస్తావించారు. రాష్ట్రంలో రోడ్లు వేయాలి అన్నా లేక అన్నా క్యాంటీన్లను మెయిన్ టెయిన్ చేయాలి అన్నా ఇంకా ఏమైనా డెవలప్మెంట్ చేయాలి అన్నా అవన్నీ పీ4 మోడల్ లోకి తీసుకుని రావాలని బాబు ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. సర్వరోగ నివారిణి అన్నట్లుగా పీ4 ఉంటుంది అన్న మాట. ధనం మూలం ఇదం జగత్ అని అన్నారు కదా. అందుకే డబ్బు సాధించాలీ అంటే పీ4 మోడల్ ఒక్కటే పరిష్కారం అని బాబు భావిస్తున్నారు. ఈ పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది అన్నది అయితే ప్రచారంలో ఉంది. ఇది మరి ఎంతవరకు నిజమో తెలియదు కానీ ప్రజల దగ్గర డబ్బులు తీసుకుని వారిని పార్టనర్ గా పెట్టి చేస్తారు అంటే ఎంతవరకూ అది సక్సెస్ అవుతుంది ఎవరు ముందుకు వస్తారు అన్నది కూడా చూడాల్సి ఉంటుంది అని అంటున్నారు. ప్రజల దగ్గర డబ్బులు వసూలు అంటే అది ప్రభుత్వానికి పార్టీలకు పెద్ద దెబ్బగా ఉంటుంది అని అంటున్నారు. పీ4 మోడల్ ని అమలు చేస్తూ రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం చేస్తారు అని అంటున్నారు. ఆ మీదట ఆ రోడ్లకు టోల్ ఫీజ్ వసూలు చేస్తారు అని అంటున్నారు. అంటే ఈ విధంగా టోల్ చార్జీలు పెట్టి వసూలు చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది అని అంటున్నారు. అయితే ఇది నిజమో కాదో తెలియదు కానీ బయట మాత్రం చాలా పెద్ద ఎత్తున చర్చ అయితే సాగుతోంది. జగన్ కూడా ఒక వైపు డబ్బులు ఇచ్చి మరో వైపు లిక్కర్ ద్వారా అదే ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారు. అంతే కాదు చెత్త పన్ను విధించి ఆదాయం పెంచుకున్నారు అని పెట్రోల్ డీజిల్ ద్వారా పన్నులు వసూలు చేశారు అని విపక్షాలు విమర్శించాయి. ఇలా గత ప్రభుత్వం చాలా రకాలుగా ప్రజల నుంచి వసూలు చేస్తూ పోయింది. అయితే జాగ్రత్త.. అందుకే ఒక వైపు ఎంతలా సంక్షేమ పథకాలు అమలు చేసినా మరో వైపు జనాల నుంచి వసూలు చేయడం వల్లనే ప్రజలు ఆ పార్టీకి కేవలం 11 సీట్లు ఇచ్చి అలా పరిమితం చేశారు అని అంటున్నారు. ఇపుడు కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం ఏదైనా ప్రజలకు మేలు చేసినా ఆ మంచి కంటే ప్రజల నుంచి ఇతర రూపాలలో వసూలు చేస్తున్నారు అన్నదే ఎక్కువగా ప్రచారం అవుతుంది. ఇక రోడ్ల విషయం చూస్తే ఇది టీడీపీ పొలిట్ బ్యూరోలో కూడా చర్చకు వచ్చినట్లుగా చెబుతున్నారు. పీ4 విధానంలో రోడ్లను అభివృద్ధి చేయడం వరకూ ఓకే కానీ ఆ తరువాత టోల్ చార్జీలు పెట్టి జనాల వద్ద వసూలు చేస్త చెడ్డ పేరు వస్తుందని పార్టీ నేతలు మాట్లాడినట్లుగా తెలిసింది. అయితే ఖజానాలో డబ్బులు లేవు. ఏపీలో రోడ్లు బాగా లేవు. రోడ్లు వేయకపోతే జనాలు అదే పెద్ద సమస్యగా భావిస్తారు. గత వైసీపీ ప్రభుత్వం మీద అదే రకమైన విమర్శలు వచ్చేవి. అందుకే కూటమి ప్రభుత్వం రోడ్లను వేయాలని నిర్ణయించుకుంది. దానికి వేల కోట్లు ఖర్చు అవుతాయి. అందుకే పీ4 విధానం అని అంటున్నారు. మరి ఈ విధానంలో రోడ్లను నిర్మించిన వారికి గిట్టుబాటు కావాలంటే టోల్ చార్జీలు వసూలు చేయాల్సిందే. మరి ఇది ద్విచక్ర వాహనాలను మినహాయించి కార్లు లారీలు ఇతర వాహనాలకు వసూలు చేస్తారా అన్నది కూడా చర్చగా ఉంది. లారీలకు టోల్ చారీలు వేసినా అది ఇండైరెక్ట్ గా ప్రజల మీదనే భారంగా మారుతుంది. ఎందుకంటే నిత్యావసరాలు ఇతర ఆహార పదార్థాలు రవాణా చేసేది లారీల ద్వారానే. అలాగే బస్సులలో ప్రయాణం చేస్తే టోల్ చార్జీలు వేస్తే అది జనాలు కట్టే టికెట్ నుంచే అదనంగా చూపించి తీసుకుంటారు. అలా ప్రజలకు ఇది భారం పడకుండా అసలు ఉండదు. చివరికి ప్రజలకు రోడ్లు వేసారు అన్న మంచి పేరు కంటే డబ్బులు వసూలు చేశారు అన్న చెడ్డ పేరే వస్తుంది. మరి ప్రభుత్వం అయితే పీపీపీ అంటోంది. అలాగే పీ4 అని అంటోంది. మరి ఈ విధానం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాల్సి ఉంది.

## నాడు-నేడు..

సరైనవిధంగా ప్రసంగాలు చేయలేకపోవడంతో వైసీపీ నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొన్నారు. రోజా, కొడాలి నాని, వంశీ వంటి వారితో తీవ్రమైన ట్రోల్స్ కూడా ఎదుర్కొన్నారు. దాదాపు గత ఏడాది జనవరిలో యువగళం పాదయాత్ర ప్రారంభించే వరకు కూడా నారా లోకేష్ ఇలాంటి అవమా నాలు ఎన్నో అనుభవించారు. అయితే.. పాదయాత్ర ప్రారంభించిన తర్వాత.. రాను రాను ఆయనలో నాయకత్వ లక్షణాలు బల పడ్డాయి. ఎక్కడ ఎలా స్పందించాలో.. ఎవరితో ఎలా మాట్లాడాలో ఆయన చాకచక్యంగా తెలుసుకున్నారు.

**నేడు:** ఇప్పుడు రెండోసారి మంత్రి అయ్యాక.. నారా లోకేష్‌లో గణనీయమైన మార్పు కనిపిస్తోంది. ప్రతి విషయా న్నీ కూలంకషంగా ఆలోచించడం.. ప్రతి వ్యక్తినీ ఆదరణగా చూసుకోవడం.. ఎవరు వచ్చినా నవ్వుతూ పలకరించడం వంటివి స్పష్టంగా కనిపిస్తున్నాయి. గతంలో మాదిరిగా ఎక్కడా తర్జన భర్జనలు లేవు. విషయం ఏదైనా సూటిగా, సుత్తి లేకుండా చెబుతున్నారు. ప్రజాదర్బార్‌లోనూ సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఏ నాయకుడు వచ్చినా.. విసుగులేకుండా వ్యవహరిస్తున్నారు. ఈ పరిణామాలను గమనిస్తే.. నాడు-నేడు నారా లోకేష్‌లో వచ్చినమార్పును స్పష్టం చేస్తున్నాయి.

## సీనియర్ జర్నలిస్ట్ ఖండవిల్లి రాజుకి భీమమహేష్ నివాళులు



**అమలాపురం రూరల్, విశ్వం వాయిస్ :** విశ్వం వాయాస్ మేనేజంగ్ డైరెక్టర్ ఖండవిల్లి రాజు అనారోగ్యం మృతి చెందడం బాధాకరమని ప్రజా చైతన్యం టీమ్ అధ్యక్షులు విశ్వం వాయాస్ రూరల్ రిపోర్టర్ పరమట భీమ మహేష్ అన్నారు. పత్రికా రంగంలో రారాజుగా మెలిగి ప్రజలకి అధికారులకి వారధిగా ఉంటూ అనేక సమస్యలకి పరిష్కరించేలా వార్తలు రాసిన రాజు మరణం అనేక మందికి తీరని లోటని, నిత్యం నాకు అనేక సలహాలు సూచనలు ఇచ్చి మాకు మద్దతుగా నిలిసే రాజుగారుమరణం మాకు తీరని లోటని భౌతికంగా దూరమైనప్పటికీ నిత్యం ఆయన రాసిన వార్తల రూపంలో ప్రజలకిఎల్లప్పుడూ మర్చిపోలేని ఆయన మృతి పట్ల ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని భీమమహేష్ అన్నారు.

## 'కాస్' అధికారిక ప్రకటన!

ఈ అభ్యర్థనపై పారిస్ కాలమానం ప్రకారం ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు 'కాస్' దీన్ని విచారించనున్నట్లు తెలిపింది. ఈ సమయంలో వినేశ్ తరుపున వాదించేందుకు ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వేతో పాటు విదుష్పత్ సింఘానియాను భారత ఒలింపిక్ సంఘం నియమించింది. వీరితోపాటు ఫ్రెంచ్ లాయర్స్ టీం కూడా వినేశ్ తరుపున వాదనలు వినిపించనుందని తెలుస్తోంది.ల ఈ సమయంలో... ఒకవేళ ఆర్బిట్రేషన్ అనుమతిస్తే వినేశ్ కు రజత పతకం దక్కే అవకాశం లేకపోలేదని అంటున్నారు. దీంతో... 'కాస్' ఇవ్వబోయే తీర్పుపై భారత అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక అనర్హత విషయానికొస్తే... ఆమె ఇప్పటికే రెజ్లింగ్ కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే!

## దినోత్సవ వేడుకలు

ఆదివాసి జండాలను ఆదివాసుల నాయకులు ఆవిష్కరించారు. ఆదివాసుల విధివిధానాలను సాంప్రదాయాలను సాంస్కృతిని అందరూ అనుసరించాలని ఆదివాసులందరూ ఐక్యంగా ఉండాలని ఏజెన్సీ ఒకటే అని నినాదాలు చేస్తూ తిరిగి చింతూరు గురుకుల పాఠశాల ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం ప్రాంగణంలో ఆదివాసులచే స్వయంగా తయారు చేయబడిన అడవి జంతువుల బొమ్మలు ఆదివాసుల వంటకాలను వారి సంస్కృతికి సంబంధించిన చిత్రపటాలను చింతూరు ఐటిడిఏ పిఓ చింతూరు ఏఎస్పీ సందర్శించారు

## ముగ్గురు నేతలు

కృష్ణమోహన్, కరణం బలరాం, ఎమ్మెల్సీ పోతుల సునీత ప్రస్తుతం వైసీపీలో ఉన్నారు. 2019 ఎన్నికల ముందు వరకు ఈ ముగ్గురూ టీడీపీలోనే ఉన్నారు. ఆ తర్వాత వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పుడు టీడీపీలోకి రావాలని గట్టి ప్రయత్నాలు ప్రారంభించారని సమాచారం. ఆమంచికి 2024 ఎన్నికల్లో సీటు దక్కకపోవడంతో ఎన్నికలకు ముందే వైసీపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తరపున చీరాలలో పోటీ చేశారు. దాదాపు 41 వేల ఓట్లను సాధించారు. ఇక 2024 ఎన్నికల్లో కరణం బలరాం తనయుడు కరణం వెంకటేశ్ వైసీపీ తరపున చీరాలలో పోటీ చేసి ఓడిపోయారు. పోతుల సునీత ఎమ్మెల్సీగా, వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఉన్నారు. ఇప్పుడు వీరంతా టీడీపీలో చేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని టాక్ నడుస్తోంది. ఆమంచి కృష్ణమోహన్.. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా, కరణం బలరాం.. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి ద్వారా టీడీపీలో చేరడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే జాగ్రత్త.. చీరాల నుంచి 2009లో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఆమంచి కృష్ణమోహన్ 2014లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి రెండోసారి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. మొన్నటి ఎన్నికల్లో ఆయనకు సీటు దక్కలేదు. ఇక 2019 ఎన్నికల్లో టీడీపీ తరఫున చీరాలలో గెలిచిన కరణం బలరాం.. ఆ తర్వాత వైసీపీలో చేరారు. మొన్నటి ఎన్నికల్లో తనకు బదులుగా తన కుమారుడిని వైసీపీ తరఫున పోటీ చేయించారు. అయితే ఆయన కుమారుడు కరణం వెంకటేశ్ ఓడిపోయారు. అలాగే పోతుల సునీత 2014లో టీడీపీ తరఫున చీరాలలో బరిలోకి దిగి ఆమంచి కృష్ణమోహన్ చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత టీడీపీ అధినేత చంద్రబాబు ఆమెకు ఎమ్మెల్సీ సీటును కట్టబెట్టారు. అయినప్పటికీ ఆమె వైసీపీలో చేరిపోయారు.

## జగన్‌కి రాహుల్ ఫోన్..!

ప్రతిపక్ష నాయకుడు అయిన రాహుల్ గాంధీ జగన్ కి ఫోన్ చేసి ఇండియా కూటమిలో చేరమని కోరుతున్నారు అని టాక్ అయితే నడుస్తోంది. బెంగళూరు కి జగన్ శుక్రవారం చేరుకుంటున్నారు. నంద్యాల పర్యటన చూసుకుని జగన్ బెంగళూరు కి ప్రయాణం కట్టారు. దీంతో అనేక రకాలైన వార్తలు షికారు చేస్తున్నాయి. బెంగళూరు వేదికగా ఒక భారీ రాజకీయ పరిణామానికి తెర లేవనుంది అని అంటున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ నుంచి కీలక నేతలు ఎవరైనా బెంగళూరు వచ్చి జగన్ తో చర్చలు జరుపుతారు అని అంటున్నారు. ఈ చర్చలు సీక్రెట్ గా సాగుతాయని అంటున్నారు.ఈ చర్చలలో అంతా సానుకూలం అనుకుంటే రాహుల్ గాంధీ నేరుగా వచ్చి జగన్ తో చర్చలు జరుపుతారు అని అంటున్నారు. ఇక ఎన్డీయే కూటమిలో వైసీపీకి నో చాన్స్ అని తేలిపోయింది. 2014 నుంచి 2019 లాంటి రాజకీయ పరిస్థితులు కూడా అక్కడ లేవు. పూర్తిగా తెలుగుదేశం ఎంపీల బలం మీద ఆధారపడిన ఎన్డీయే ప్రభుత్వం టీడీపీని కాదని వైసీపీని చూసే అవకాశాలు ఏ మాత్రం లేవు అని అంటున్నారు. అక్కడ టీడీపీ జనసేన స్ట్రాంగ్ గా ఉన్న పార్టీలు. ఏ విధంగా చూసినా ఎన్డీయే కూటమిలోకి జగన్ ని రానీయరు అని టీడీపీ కూటమిలో అంతా అంటున్నారు. ఇక ఏపీలో అన్ని విధాలుగా రాజకీయ ఇబ్బందులు పడుతున్న వైసీపీకి జాతీయ పార్టీ అండదండలు కావాలని అంటున్నారు. ఈ క్రమంలోనే ఇండియా కూటమి వైపుగా వైసీపీ అడుగులు పడుతున్నాయి. ఏదో ఒక కూటమిలో వైసీపీ ఉండాల్సిన అనివార్య పరిస్థితులు ఉన్నాయని అంటున్నారు. అలా చేస్తేనే జగన్ కి ఢిల్లీ స్థాయిలో ఒక సపోర్ట్ అయితే దొరుకుతుంది అని అంటున్నారు. ఇక జగన్ అక్రమాస్తుల కేసుల విషయానికి వస్తే వాటికి సంబంధించిన అన్ని చార్జిషీట్లూ వేశారు కాబట్టి ఇంక అరెస్ట్ చేసే అవకాశం అయితే ఉండదని అంటున్నారు. ఇక కొత్తగా జగన్ మీద కేసులు పెడితే తప్ప ఆయనని ఏమీ చేయలేరు. ఒకవేళ అలా అనుకున్నా జగన్ మీద టార్గెట్ చేసి కొత్త కేసులు పెట్టినా ఆయన ఇండియా కూటమిలో ఉంటే గట్టి మద్దతు లభిస్తుంది కాబట్టి ఎవరూ ఏమీ చేయలేరని అంటున్నారు. అయితే జాగ్రత్త.. మరో వైపు చూస్తే ఏపీలో రాజకీయ పరిస్థితులు చూస్తే వైసీపీకి అత్యంత ఇబ్బందికరంగా ఉన్నాయి. టీడీపీ జనసేన వెరీ స్ట్రాంగ్ గా ఉన్నాయి. ఈ బలం ముందు వారి అధికారం ముందు వైసీపీ తట్టుకుని నిలబడడం బహు కష్టం అని తేల్చేస్తున్నారు. కేంద్రంలో బీజేపీ అండ అయితే 2014 నుంచి 2019 మధ్యలో వైసీపీకి ఎంతో కొంత దొరికింది. ఆనాడు బీజేపీ ఫ్రీ బర్డ్ గా ఉండేది. సొంత మెజారిటీతో అధికారం చలాయించేది. ఇపుడు అలాంటిది లేదు కాబట్టి ఏపీలో టీడీపీ జనసేన చెప్పినట్లుగా రాజకీయ ప్రత్యర్థిగా వైసీపీని భావించాల్సిందే. ఆ క్రమంలో కొత్త కేసులు ఏమైనా పెట్టినా పెట్టవచ్చు. అదే జరిగితే జగన్ ఒంటరి అయిపోతారు. గతంలో జగన్ జైలుకు వెళ్తే ఆయన తల్లి చెల్లెలు పార్టీ కొమ్ము కాశారు. కానీ ఈసారి అలాంటి పరిస్థితి ఉండదని అంటున్నారు. ఇప్పటికే ఎన్నికల్లో వైసీపీ దారుణమైన ఫలితాలను మూటగట్టి కోవడంతో పార్టీ మొత్తం డీ మోరలైజ్ అయింది. ఎక్కడికక్కడ క్యాడర్ నిస్తేజం అయింది. అసలు నాయకులే స్తబ్దుగా ఉండిపోతున్నారు. కొందరు అయితే పార్టీ మారుతున్నారు. మరి కొందరు ఎందుకొచ్చిన రాజకీయం అనుకుంటున్నారు.

## రాంగ్ టైమ్‌లో రేవంత్ ?

అంతా ఇపుడు ఆర్థిక మాంద్యాన్ని తీవ్రంగా ఎదుర్కొంటోంది. ఎక్కడ చూసినా పారిశ్రామిక కళ తగ్గి వెలవెల బోతోంది. ఏ పెద్ద సంస్థ చూసినా కూడా ఉన్న బాధ్యతల నుంచి తప్పించుకోవాలని అన్నీ తగ్గించుకోవాలని చూస్తోంది. ఈ కటింగ్ బడ్జెట్ మేనేజ్మెంట్ లో బిగ్ షాట్స్ పారిశ్రామిక దిగ్గజాలు తలమునకలు అయి ఉన్న వేళ రేవంత్ రెడ్డి పెట్టుబడుల కోసం అమెరికా టూర్ పెట్టుకోవడం పట్ల చర్చ అయితే సాగుతోంది. ఇక అమెరికా విషయానికి వస్తే అన్నింటిలోనూ అగ్ర తాంబూలం గా ఉన్న ఆ దేశం ఆర్థిక మాంద్యంలో ముందు ప్లేస్ లో ఉంది దాంతోనే సతమతం అవుతోంది. ఆర్థిక మాంద్యం నేపథ్యంలో జాబ్ కటింగ్ అన్నది పెద్ద ఎత్తున చేస్తున్న పరిస్థితి ఉంది. ఉన్న దాన్ని ఎలా నిర్వహించాలి అని పారిశ్రామిక వేత్తలు బుర్రలు బద్దలు కొట్టుకునే తరుణంగా ఉంది. ఈ టైం లో తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడులు అంటూ అమెరికాకు టూర్ కి వెళ్లడం చూస్తే వారికి ఉన్న బాధలకు ఈ వైపుగా చూసే తీరుబాటు కానీ ఓపిక కానీ ఉంటాయా అన్నదే చర్చగా ఉంది. తెలంగాణాలో పెట్టుబడులు పెట్టండి అని అక్కడ కంపెనీలను రేవంత్ రెడ్డి ఎంత కోరినా ఎన్ని రకాలైన రాయితీలు ఇచ్చినా ఈ టైమ్ లో ఎవరు వస్తారు అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మరి ఈ పరిస్థితి సీఎం బృందానికి కూడా అర్థం అయింది అని అంటున్నారు. అందుకే రేవంత్ రెడ్డి కూడా అందరినీ కలిసి ఒప్పందాలను మాత్రమే కుదుర్చుకుంటూ ఎంఓయూల మీద సైన్ చేస్తున్నారు అని అంటున్నారు. అయితే ఎంఓయూలు అన్నీ కాగితాల మీదనే ఉంటాయి. అవి మెటీరియలైజ్ అయ్యేంతవరకూ ఎవరికీ నమ్మకాలు లేవు అని అంటున్నారు. ప్రతీ ఒప్పందం అమలు కావాలని రూల్ ఏమీ లేదు. పైగా ఇపుడు ఉన్న ఆర్థిక మాంద్యం లో ఎవరూ కూడా గట్టిగా కమిట్ అయ్యే సూచనలు అయితే లేవు అనే అంటున్నారు. దాంతో ఈ ఎంఓయూల మీద కూడా డిస్కషన్ హాట్ హాట్ గానే సాగుతోంది. ఇక గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు అప్పటి ఐటీ మినిస్టర్ కేటీఆర్ అమెరికా టూర్ చేశారు కొన్ని పెట్టుబడులు సాధించారు అంటే ఆనాటి వాతావరణమే వేరు అని అంటున్నారు. ఐటీ బూమ్ అపుడు ఉందని దాని వల్లనే పెట్టుబడులు కొన్ని అయినా తెలంగాణాకు వచ్చాయి అని గుర్తు చేస్తున్నారు. ఆనాటికీ నేటికీ ఎంతో తేడా ఉందని ఈ క్రమంలో ఎవరు పెట్టుబడులు పెడతారు అన్నదే పెద్ద ప్రశ్న అని అంటున్నారు. ఒక కంపెనీ అయినా పరిశ్రమ అయినా పెట్టుబడులు పెట్టాలీ అంటే దానికి తగిన మార్కెట్ కూడా చూసుకోవాల్సి ఉంటుంది. మరో వైపు చూస్తే టెక్నికల్ గా అన్నీ అందుబాటులో ఉండడంతో ప్రపంచ గమనం మారిపోతోంది. టార్గెట్ కస్టమర్లు గతంలో ఉండేవారు. ఇపుడు ఆ పరిస్థితి లేదు. దాంతో కంపెనీలు ఎంతో శ్రమకు ఓర్చి పెట్టినా ప్రొడక్షన్ చేసినా తగిన మార్కెట్ లేకపోతే అంతా వేస్ట్ అనే అంటున్నారు. దాంతో పాటు ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలకు గతంలో పారిశ్రామిక వేత్తలు మొగ్గు చూపేవారు. ఇపుడు అందరూ పిలుస్తున్నారు. ఈ స్ట్రాటజీ వారికి కూడా అర్థం అయిపోయింది. వీటిని చూసుకుని పెట్టుబడులు పెట్టి తమ పుట్టె ముంచుకునేందుకు ఇపుడున్న అస్థిరమైన ఆర్థిక పారిశ్రామిక వాతావరణంలో ఎవరూ డేర్ గా స్టెప్ వేయడం లేదు అని అంటున్నారు. అందువల్ల రేవంత్ రెడ్డి సీఎం గా తొలి అమెరికా టూర్ ఎలా ఉంది రిజల్ట్ ఏమిటి అన్నది విశ్లేషించుకునే ముందు ఇవన్నీ కూడా చూడాల్సి ఉంటుంది. దాని కంటే ముందు రేవంత్ రెడ్డి రాంగ్ టైమ్ టూర్ ని ఎంచుకున్నారు అన్నది కూడా గుర్తుంచుకోవాలని అంటున్నారు.

## జిల్లా ఎస్పీనీ కలిసిన కామన



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్ పి బి కృష్ణారావు ను శుక్రవారం అమలాపురం ఎస్పీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కామన ప్రభాకర రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏఐసీసీ సభ్యులు యార్ల గడ్డ రవీంద్ర ,జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ వడ్డి నాగేశ్వరరావు, జిల్లా రైతు కాంగ్రెస్ నేతలు దేసినీడి ఉదయ భాస్కరరావు, అప్పన రామకృష్ణ తదితరులు ఎస్పివి కలిసిన వారిలోఉన్నారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి, పూలబొకే ఇచ్చి సత్కరించారు.

## వైసీపీకి ఆళ్ల నాని రాజీనామా

అవకాశం దక్కింది. కోవిడ్ సమయంలో ఆళ్ల నాని బాగా పనిచేశారనే పేరు తెచ్చుకున్నారు. అయినా జగన్ రెండో విడత మంత్రివర్గ విస్తరణలో ఆళ్ల నానికి పదవి పోయింది. ఆళ్ల నాని స్థానంలో పశ్చిమ గోదావరి జిల్లాకే చెందిన కొట్టు సత్యనారాయణకు డిప్యూటీ సీఎం పదవి దక్కింది. మరోవైపు తనకు మంత్రి పదవి పోయినప్పటి నుంచి ఆళ్ల నాని కూడా అసంతృప్తిగా ఉన్నారని వార్తలు వచ్చాయి. జనసేనాని పవన్ కల్యాణ్ పైన, ప్రతిపక్ష నేత చంద్రబాబుపైన ఆయన గతంలో విమర్శలు చేసేవారు. అయితే అది కూడా మిగతా వైసీపీ నేతల్లా కాకుండా మంచి భాషనే ఉపయోగించేవారు. అయితే మంత్రి పదవి పోయిన దగ్గర నుంచి ఆళ్ల నాని అసలు వార్తల్లో కనిపించడం మానేశారు. మరోవైపు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సరిగా నిర్వహించిన ఎమ్మెల్యేల్లో ఆళ్ల నాని కూడా ఉన్నారని.. ఈ కార్యక్రమంలో తొలి నాళ్లలోనే సీఎం జగన్ హెచ్చరించినట్టు వార్తలు వచ్చాయి. ఇటీవల ఎన్నికల్లో ఏలూరు ఎంపీ స్థానం నుంచి పోటీ చేయడానికి నాని ఆసక్తి చూపారని టాక్ నడిచింది. అయితే వైఎస్ జగన్ ఆయనను ఏలూరు అసెంబ్లీ స్థానం నుంచే పోటీ చేయించారు. ఏలూరులో 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయిన ఆళ్ల నాని 2004లో కాంగ్రెస్ పార్టీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లోనూ విజయం సాధించారు. 2014లో వైసీపీ తరఫున బరిలోకి దిగి టీడీపీ అభ్యర్థి బడేటి బుజ్జి చేతిలో ఓడిపోయారు. 2019లో మళ్లీ విజయ బావుటా ఎగురవేశారు. మొత్తం మీద మూడుసార్లు ఆళ్ల నాని ఏలూరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా వైసీపీకి ఆళ్ల నాని రాజీనామా ప్రకటించారు. వ్యక్తిగత కారణాల వల్లే రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. ప్రత్యక్ష రాజకీయాలకు దూరం కానున్నట్టు వెల్లడించారు.

## నేటి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యను మానుకోవాలి

### పేరు తొలగించడం రాజ్యాంగానికి విరుద్ధం
### జేసిఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు ఆవేదన వ్యక్తం




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడ నడిబొడ్డులో 430 కోట్ల రూపాయలతో నిర్మించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కింద మ్యాన్యుమెంటల్‌పై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేరు ను ప్రస్తుత ఏపీఐఐసీ శాఖ ఆధ్వర్యంలో తొలగించడం అనేది రాజ్యాంగ విరుద్ధమని కోడ్ ఆఫ్ కాండాక్ట్ కు విరుద్ధంగా ప్రవర్తించడం పట్ల జేసిఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడడం పట్ల సమాజానికి ఏమి సందేశం ఇవ్వదలిచారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు అంబేద్కర్ మహాశిల్పం వద్ద రాత్రి లైట్లు తొలగించి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేరు తొలగించడం ప్రభుత్వ కక్షగా పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 206 అడుగులు ఎత్తులో సగర్వంగా రాజ్యాంగ నేతను గౌరవించుకున్న ఘనత మన రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాలలో జగన్ పేరు వస్తుందని రాకుండా చేయడానికి ఈ విధంగా చేస్తున్నారని ఇది హేయమైన చర్యగా పేర్కొన్నారు.

